ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 83 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 29 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 83 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 29 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# అమరావతిలో బ్యాంకుల హాబ్..

## 15 ఆర్థిక సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన నిర్మల

- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రూ.1,328 కోట్ల పెట్టుబడులు, 6,500కు పైగా ఉద్యోగాల అంచనా
- ఎస్బీఐ, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి ప్రముఖ సంస్థల రాక

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 15 బ్యాంకులు మరియు బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ హాజరయ్యారు.రాజధానిలోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన ఉన్న సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంస్థల ఏర్పాటు ద్వారా రాజధానికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా సుమారు 6,514 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఏపీసీఆర్డీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ చారిత్రక కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమరావతిలో కార్యాలయాలను ఏర్పాటు చేయనున్న వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, నాబార్డ్, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీబీఐ వంటి ప్రముఖ జాతీయ సంస్థలు ఉన్నాయి. ఈ పరిణామంతో రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.




### శంకుస్థాపన జరిగిన సంస్థలు, పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ): రూ.300 కోట్ల పెట్టుబడి, 2000 ఉద్యోగాలు
2. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.50 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
3. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు: రూ.256 కోట్ల పెట్టుబడి, 1000 ఉద్యోగాలు
4. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
5. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్): రూ.200 కోట్ల పెట్టుబడి, 400 ఉద్యోగాలు
6. బ్యాంక్ ఆఫ్ ఇండియా: రూ.40 కోట్ల పెట్టుబడి, 200 ఉద్యోగాలు
7. కెనరా బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
8. బ్యాంక్ ఆఫ్ బరోడా: రూ.60 కోట్ల పెట్టుబడి, 300 ఉద్యోగాలు
9. ఇండియన్ బ్యాంక్: రూ.40 కోట్ల పెట్టుబడి, 105 ఉద్యోగాలు
10. నాబార్డ్: రూ.90 కోట్ల పెట్టుబడి, 160 ఉద్యోగాలు
11. పంజాబ్ నేషనల్ బ్యాంక్: రూ.15 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు
12. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్: రూ.4 కోట్ల పెట్టుబడి, 65 ఉద్యోగాలు
13. ఐడీబీఐ బ్యాంక్: రూ.50 కోట్ల పెట్టుబడి, 215 ఉద్యోగాలు
14. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ): రూ.22 కోట్ల పెట్టుబడి, 1036 ఉద్యోగాలు
15. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్: రూ.93 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు



ఒకేరోజు 15 జాతీయ స్థాయి ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరగడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్రం రాజధాని అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

## ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్



- వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం
- 'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్టు ప్రకటన
- బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్
- చట్టవిరుద్ధ వలసదారులను దేశం నుంచి పంపివేస్తామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధా నంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన

వివరాలు 2లో..

## ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి..

### అమెరికా, చైనా తర్వాత మనమే



- ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత్‌కు మూడో స్థానం
- అగ్రస్థానంలో అమెరికా.. రెండో స్థానంలో చైనా
- 'మేజర్ పవర్' హోదాను అందుకున్న భారత్
- ఆర్థిక, సైనిక సామర్థ్యాలు పెరగడమే ప్రధాన కారణం

పెన్ పవర్ డెస్క్:ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత థింక్‌ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025'లో భారత్

వివరాలు 2లో..

## దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- 1631రోజులు కొనసాగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం
- రాష్ట్రానికి నిర్మలా సీతారామన్ అన్నివిధాలా సహకరిస్తున్నారు
- 15 బ్యాంకు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



పెన్ పవర్ డెస్క్: దేవతల రాజధాని, రైతుల త్యాగం అమరావతిని దెయ్యాలు విధ్వంసం చెయ్యాలని చూశాయి. మూడు రాజధానులపేరు తో మూడుముక్కలాట ఆడి ఒక్క ఇటుక పెట్టలేదు. నాటి ముఖ్యమంత్రి ఉండటానికి మాత్రం 700 కోట్ల తో ప్యాలెస్ కట్టుకున్నారు. ఎన్ని కుట్రలు చేసిన జై అమరావతి అన్న నినాదాన్ని ఆపలేకపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా

వివరాలు 2లో..

## అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన



పెన్ పవర్ డెస్క్:బ్యాంకులు, బీమా కంపెనీల శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరై ప్రసంగించారు. జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శు భసూచికమన్నారు.బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా.

వివరాలు 2లో..

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం




- కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు
- లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు
- ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి,

వివరాలు 2లో..

## జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

- త్రిరాష్ట్ర సరిహద్దులో మావోయిస్టుల సామూహిక లొంగుబాటుకు రంగం సిద్ధం
- జనవరి 1న ఆయుధాలు వదిలేస్తామన్న ఎంఎంసీ జోన్
- ఉత్తమ పునరావాస ప్యాకేజీ ప్రకటించాలని మూడు రాష్ట్రాలకు విజ్ఞప్తి
- ఈ ఏడాది పీఎల్‌జీఏ వారోత్సవాలు రద్దు చేస్తున్నట్టు సంచలన ప్రకటన
- కేడర్ సమన్వయం కోసం ఓపెన్ రేడియో ఫ్రీక్వెన్సీ విడుదల

వివరాలు 2లో..



## అమరావతి రెండో దశకు శ్రీకారం...

### కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



- అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం
- ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం
- అభివృద్ధికి సహకరించాలని, ఐక్యంగా ఉండాలని రైతులకు సీఎం చంద్రబాబు సూచన
- ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే భూ సమీకరణ అని ప్రభుత్వం వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండో దశ భూ సమీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

వివరాలు 2లో..



## శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- శ్రీలంకను అతలాకుతలం చేస్తున్న 'దిత్వా' తుపాను
- భారీ వర్షాలు, వరదలకు 56 మందికి పైగా మృతి
- తమిళనాడు తీరం వైపు దూసుకొస్తున్న తుపాను
- శ్రీలంకకు సాయం అందించనున్న భారత నౌకాదళం
- ప్రభావిత ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:'దిత్వా' తుపాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతు ల సంఖ్య 56కు చేరింది. ఈ తుపాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది.గత రెండు రోజులుగా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# లోకల్ బాడీ పోల్స్

### ఏపీ రాజకీయం మళ్లీ ముదురుతున్న వేడి

రాష్ట్ర రాజకీయ ప్రవాహాన్ని నిర్ణయించనున్న స్థానిక యుద్ధం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రం మొత్తం ఆలుమగలు చర్చించేది ఒక్కటేలోకల్ బాడీ పోల్స్ ఎప్పుడు? ఎవరు ముందంజలో? ఎవరి దెబ్బకు ఎవరు నిలబడతారు? ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం చేస్తున్న సమీక్షలు, కమిటీ సమావేశాలు, ఫీల్డ్ రిపోర్టులు అన్నీ సూచిస్తున్నదేమిటంటేఏపీ స్థానిక ఎన్నికల కోసం కౌంట్‌డౌన్ మొదలైంది. పంచాయతీ నుండి కార్పొరేషన్ వరకు గడువులు దగ్గర, పోటీ తప్పని పరిస్థితి ప్రస్తుత సర్పంచులు, వార్డ్ సభ్యులు, ఎంపీ సభ్యుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు మాత్రమే ఉండనుంది. అదే సమయంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కౌన్సిలర్లు, కార్పొరేటర్ల పదవీకాలం మార్చి 2026 నాటికి ముగియనుంది. చట్టం ప్రకారం ఐదేళ్ల కాలం ముగియడానికి మూడు నెలలు ముందే ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రభుత్వ వర్గాల్లో, ఎన్నికల సంఘం కార్యాలయంలో ఒకే మాట "జనవరి నుంచి పోలింగ్ యంత్రాలు మళ్లీ మోగే అవకాశం ఉంది" కులగణన సంక్లిష్టత %–% ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభావం? : అప్పటివరకు కులగణన పూర్తికాలేకపోతే మార్చిలో జరిగే పది తరగతి పరీక్షలు పూర్తయ్యాకే పంచాయతీలతో ప్రారంభించి, తరువాత మున్సిపాలిటీలు, తరువాత జడ్పీటీసీ–ఎంపీటీసీ పోల్స్ జరిపే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇకపోతే, గ్రామాల్లో ఇప్పటికే ఎలక్షన్ హీట్ మొదలైపోయింది. గౌరవాలు, ఆధిపత్యం, నాయకత్వంఏ పార్టీకి చెందిన వారైనా ఇప్పుడు సమీకరణలు సరిగ్గా వేసుకోవాల్సిన టైమ్ ఇదే. కూటమి ధీమా %–% "అధికారం ప్రజాభిమానం" హైలైట్ : 2024లో భారీ విజయం సాధించిన కూటమి (టీడీపీ%–%జనసేన%–%బీజేపీ) ఇప్పుడు స్థానిక ఎన్నికలను కూడా స్వింగ్ ఫేజ్లో చూసుకుంటోంది. ప్రజల్లో ప్రభుత్వంపై పాజిటివ్ మూడ్ ఉందని అంచనాలతో, ఈ ఎన్నికలు ప్రభుత్వం బలోపేతం అవ్వడానికి ఒక కీలక అవకాశంగా చూస్తున్నారు. టీడీపీ %–% రాష్ట్రవ్యాప్తంగా జడ్పీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులన్నింటిపై దృష్టి. జనసేన %–% గోదావరి, రాయలసీమ జిల్లాల్లో సీరియస్‌గా గ్రౌండ్‌వర్క్. బీజేపీ %–% బలమైన క్యాడర్ ఉన్న ప్రాంతాల్లో టికెట్లు తీసుకుని గెలవడమే లక్ష్యం. కూటమి అంతర్గతంగా కూడా తమ బలం ఏంటో స్థానిక స్థాయిలో నిరూపించుకునేందుకు ఇది మంచి వేదిక. వైసీపీ %–% ప్రభుత్వం కోల్పోయిన తర్వాత 'వేడి' కాదు%ఔ% 'సైలెన్స్' ఎక్కువ? 2019%–%2024 మధ్య రాష్ట్రాన్ని మొత్తం నీలం రంగులో మార్చిన వైసీపీ ప్రస్తుతం మాత్రం తీవ్రమైన ఆత్మస్థైర్య సంక్షోభం ఎదుర్కొంటోంది. చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు ఖాళీ ఉన్న నాయకులు చురుకుదనం తగ్గిన పరిస్థితి కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించని దశ గతంలో అధికారం అండతో 99% స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీ%ఔ% ఇప్పుడు "పోటీ చేసే స్థోమత ఉందా?" అన్న ప్రశ్నే రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ. జగన్ ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకోవడం%ఔ% "యాక్టివ్ కాదు అంటే రీప్లేస్ చేస్తా" అన్న హెచ్చరిక%ఔ% ఇవి అన్నీ కలిసి వైసీపీ లోపల గందరగోళ పరిస్థితిని తెలియజేస్తున్నాయి. పూర్వ వైభవం దూరమై%ఔ% లెక్కలు కూర్చుకుంటున్న వైసీపీ జగన్ స్వంత జిల్లాలో కూడా జడ్పీటీసీ సీట్లు కోల్పోవడం అసెంబ్లీ ఎన్నికల కోల్పోవడం క్యాడర్‌లో నిస్సత్తువ ఇవన్నీ కలిసి ఇప్పుడు వైసీపీకి లోకల్ బాడీ పోల్స్ పెద్ద పరీక్షగా మారాయి. ఏకపక్ష విజయం లక్ష్యంగా పెట్టుకుని నడిచిన పార్టీ%ఔ% ఇప్పుడు కనీసం పోటీ సరైన రీతిలో చేయగలదా అన్న అనుమానం రాజకీయ విశ్లేషకులలో స్పష్టంగా వినిపిస్తోంది. ప్రజాభిప్రాయంపార్టీల భవిష్యత్ దిశ : స్థానిక ఎన్నికలు అనేవి 'గ్రౌండ్ నిజం'ను బయటపెట్టే అత్యంత కీలక యుద్ధాలు. ఎవరి నాయకత్వం ఇంకా ప్రజల్లో ఉంది? ఎవరి క్యాడర్ బలంగా ఉంది? ఎవరి వర్గపోరు పోరు ఎవరికి రావచ్చు? ఈ ఎన్నికలు మాత్రమే చెప్పగలవు. చివరిగా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ త్వరలో మరో రాజకీయ మార్పు దశలోకి అడుగుపెట్టబోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం గ్రామస్థాయి పోరు కాదు ఇవి 2029 సాధారణ ఎన్నికల బాటను నిర్ణయించే తొలి పరీక్ష. కూటమి పటిష్టంగా ముందుకెళ్తుందా? వైసీపీ మళ్లీ లేచి నిలబడుతుందా? జనసేన%–%బీజేపీ ఎలా ప్రదర్శిస్తాయి? ఇది కేవలం ఓటు సమరం కాదు రాష్ట్ర రాజకీయ పటాన్ని మార్చే యుద్ధం. ప్రజలు ఎవరిని నమ్ముతారు? ఎవరిని తిరస్కరిస్తారు? దానికి సమాధానం రానున్న 4 నెలలలోనే రాబోతోంది.

# అమరావతి రెండో దశకు శ్రీకారం...

## కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించాలన్నా, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్ వంటి భారీ మౌలిక సదుపాయాలు నిర్మించాలన్నా భూమి అత్యవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారమే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, కేబినెట్ సమావేశంలో రెండో దశ భూ సమీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో భూసేకరణ చేపట్టబోయే గ్రామాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి గ్రామాలను అధికారులు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్య వివరాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కేబినెట్ పరిశీలించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 16,666 ఎకరాలతో పాటు ప్రభుత్వ, అసైన్డ్ భూములను కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.ఇప్పటికే మొదటి విడతలో రైతుల నుంచి సుమారు 34,000 ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. తాజాగా రెండో విడతలో మరో 20,000 ఎకరాలు సేకరించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్డీఏకు అప్పగించనున్నారు. దీంతో రాజధాని నిర్మాణం కోసం మొత్తం దాదాపు 70,000 ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది.

**రైతులు సహకరించాలి: సీఎం చంద్రబాబు**

ఈ నేపథ్యంలోనే గురువారం సచివాలయంలో రాజధాని రైతులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో, రాజధాని అభివృద్ధికి రైతులు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రైతుల సహకారం లేకపోతే అమరావతి కేవలం ఒక మున్సిపాలిటీగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత విభేదాలు, అనవసరమైన జేఏసీలతో సమస్యలు సృష్టించవద్దని, ప్రతి చిన్న విషయానికీ సోషల్ మీడియాలో చర్చ చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. రైతులంతా కలిసికట్టుగా ఒకే 'అమరావతి అభివృద్ధి కమిటీ'గా ఏర్పడి రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కేబినెట్ నిర్ణయంతో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది.

## జనవరి 1... ఏఎంసీ జోన్ మావోయిస్టుల లొంగుబాటుకు ముహూర్తం ఖరారు

మావోయిస్టు ఉద్యమం పతనానికి అద్దం పట్టేలా సంచలన పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ 2026 జనవరి 1న మూకుమ్మడిగా ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలో కలుస్తామని అధికారికంగా ప్రకటించింది. ఇది త్రిరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం దాదాపుగా కుప్పకూలిపోయిందనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది.

ఈ మేరకు ఎంఎంసీ జోన్ అధికార ప్రతినిధి 'అనంత్' పేరుతో ఒక పత్రికా ప్రకటనతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులకు వేర్వేరుగా లేఖలు విడుదలయ్యాయి. తాము లొంగిపోవడం లేదని, "పునరావాస మార్గాన్ని" ఎంచుకుంటున్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు. తమపై యాంటీ–నక్సల్ ఆపరేషన్లను తక్షణమే నిలిపివేయాలని, సాధ్యమైనంత ఉత్తమ పునరావాస ప్యాకేజీని ప్రకటించి, తమకు సురక్షిత మార్గాన్ని కల్పించాలని మూడు రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఏ ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీ, గౌరవం ఇస్తుందో ఆ ప్రభుత్వంతోనే కలిసి నడుస్తామని అనంత్ తేల్చిచెప్పారు.ఈ ఏడాది జరగాల్సిన వార్షిక పీఎల్‌జీఏ వారోత్సవాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. కేడర్ ఎవరూ వ్యక్తిగతంగా లొంగిపోవద్దని, అందరూ సామూహికంగా జనవరి 1 వరకు ఆగాలని విజ్ఞప్తి చేశారు. సాయుధ పోరాటానికి ఇది సరైన సమయం కానందుకే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంటున్నామని, ఇది సిద్ధాంతాన్ని మోసం చేయడం కాదని అనంత్ వివరించారు.వివిధ ప్రాంతాల్లో ఉన్న కేడర్‌తో సమన్వయం కోసం ఒక ఓపెన్ బాఫెంగ్ రేడియో ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేశారు. డిసెంబర్ 2025 నెల మొత్తం, జనవరి 1న ఉదయం 11 గంటల నుంచి 11.15 గంటల మధ్య ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీక్వెన్సీ ద్వారా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.

"మనం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. కామ్రేడ్స్ అందరూ ధైర్యం కోల్పోవద్దు. మనం అందరం కలిసి జనవరి 1న పునరావాస మార్గంలో నడుద్దాం" అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.ఈ లేఖలు అందిన విషయాన్ని మూడు రాష్ట్రాల ఉన్నత భద్రతాధికారులు ధృవీకరించారు. భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్లు, 2025లో పెద్ద ఎత్తున లొంగుబాట్లతో మావోయిస్టుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదనడానికి ఈ ప్రకటన బలమైన నిదర్శనమని అధికారులు తెలిపారు. ఈ లేఖపై ప్రభుత్వాలు అధ్యయనం చేస్తున్నాయని, త్వరలోనే సమన్వయంతో కూడిన స్పందన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల పలువురు సీనియర్ నేతలు లొంగిపోవడం లేదా ఎన్‌కౌంటర్లలో మరణించడంతో ఎంఎంసీ జోన్ తీవ్రంగా బలహీనపడిన విషయం తెలిసిందే.

## ట్రంప్ కీలక ప్రకటన.. ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

- మొదటి పేజి తరువాయి

ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై కాల్పులు జరిపిన ఘటన నేపథ్యంలో.. మూడవ ప్రపంచ దేశాల (అభివృద్ధి పరంగా వెనుకబడిన పేద దేశాలను గతంలో అలా పిలిచేవారు) నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఓ నేషనల్ గార్డ్ చికిత్స పొందుతూ చనిపోయారు. మరోకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక, తాజాగా ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉద్యోగాలు, విద్య, ఆశ్రయం కోసం అమెరికాకు వెళ్లే లక్షలాది మందిపై తీవ్ర ప్రభావం పడనుంది.ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. అమెరికా సాంకేతికంగా పురోగతి సాధించినప్పటికీ, ప్రస్తుత వలస విధానం దేశ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసిందని ఆరోపించారు. "అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి మూడవ ప్రపంచ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తాను. బైడెన్ హయాంలో అక్రమంగా దేశంలోకి వచ్చిన లక్షలాది మంది అనుమతులను రద్దు చేస్తాను. అమెరికాకు ఆస్తిగా కాకుండా భారంగా మారిన వారిని, మన దేశాన్ని ప్రేమించలేని వారిని తొలగిస్తాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

అంతేకాకుండా దేశ పౌరులు కానివారికి అన్ని రకాల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలపై ఆధారపడేవారిని, దేశ భద్రతకు ముప్పుగా మారేవారిని, పాశ్చాత్య నాగరికతకు అనుకూలంగా లేనివారిని దేశం విడిచి పంపిస్తామని హెచ్చరించారు. "ఈ పరిస్థితిని 'రివర్స్ మైగ్రేషన్' ద్వారానే సరిదిద్దగలం" అని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, అమెరికా వలసలను నిలిపివేసిన దేశాల జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా ఖండాలకు చెందిన దేశాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, ఇరాన్, క్యూబా, వెనెజులా, యెమెన్ వంటి దేశాలు ఉండటం గమనార్హం. వలసలను నిలిపివేసిన 'థర్డ్ వరల్డ్' దేశాల జాబితా ఇదే..

ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, బురుండి, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, క్యూబా, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, సియెర్రా లియోన్, సోమాలియా, సూడాన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజూలా, యెమెన్.

## ఆసియాలో పెరిగిన భారత్ పలుకుబడి.. అమెరికా, చైనా తర్వాత మనమే

- మొదటి పేజి తరువాయి

మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో నిలవగా, చైనా రెండో స్థానంలో ఉంది.

ఆసియాలోని 27 దేశాలు, ప్రాంతాల సమగ్ర శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తూ లోవీ ఇన్‌స్టిట్యూట్ ఏటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. సైనిక సామర్థ్యం, ఆర్థిక సంబంధాలు, దౌత్యపరమైన పలుకుబడి, సాంస్కృతిక ప్రభావం వంటి 8 అంశాల పరిధిలోని 131 సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను కేటాయించారు. ఈ ఏడాది భారత్ 40 పాయింట్ల స్కోరుతో తన ర్యాంకును పదిలం చేసుకోవడమే కాకుండా, తొలిసారిగా 'మేజర్ పవర్' హోదాను అందుకుంది.కరోనా మహమ్మారి తర్వాత బలమైన ఆర్థిక పునరుజ్జీవనం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాబల్యం, సైనిక సామర్థ్యం మెరుగుపడటం వంటి కారణాలతో భారత్ శక్తి పెరిగిందని లోవీ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో పేర్కొంది.

ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ముందున్నప్పటికీ, చైనాతో మాత్రం ఇంకా చాలా వ్యత్యాసం ఉందని నివేదిక స్పష్టం చేసింది.ఈ జాబితాలో 81.7 స్కోరుతో అమెరికా తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా, 73.7 స్కోరుతో చైనా రెండో స్థానంలో నిలిచి అమెరికాతో అంతరాన్ని తగ్గించుకుంటోంది. మరోవైపు 2019 తర్వాత రష్యా తన శక్తిని తిరిగి పుంజుకోవడం ఈ నివేదికలో ఒక ముఖ్యమైన అంశంగా నిలిచింది. జపాన్ శక్తి నిలకడగా ఉండగా, ఆగ్నేయాసియా దేశాలు స్వల్ప మెరుగుదలను కనబరిచాయి.

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం

- మొదటి పేజి తరువాయి

జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

## అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి పాలన

- మొదటి పేజి తరువాయి

రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి ధన్యవాదాలని అన్నారు.

## శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకు గాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, ద్వీపవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది.అనేక ప్రాంతాలు నీట మునగడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొండ ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. కార్లు నీటిలో కొట్టుకుపోవడం, ఇళ్ల పైకప్పులపైకి ఎక్కి ప్రజలు ప్రాణాలు కాపాడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు శుక్రవారం సెలవు ప్రకటించింది. అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి, సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎంపీలకు సూచించారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల శ్రీలంక రూపాయల (సుమారు రూ. 2.9 లక్షలు) పరిహారం ప్రకటించారు. మరోవైపు, శ్రీలంక అభ్యర్థన మేరకు సహాయక చర్యల కోసం కొలంబోలో ఉన్న ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి హెలికాప్టర్లను పంపేందుకు భారత్ అంగీకరించింది.

# దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

- మొదటి పేజి తరువాయి

సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉద్దండరాయు నిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మా ట్లాడుతూ... చిన్న పిల్లాడి నుండి 80ఏళ్ల వృద్ధుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారు, మహిళా రైతులను పోలీసులతో బూటుకాళ్లతో తన్నించారు. 1631 రోజులు జరిగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర. 270 మంది రైతులు చనిపోయారు, 3 వేల మంది రైతులపై కేసులు పెట్టారు. ఆపేస్తే అగిపోవడానికి అది ఎవరి ఇంట్లో స్విచ్ కాదు, అమరావతికి శంకుస్థాపన చేసింది గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు. ముఖ్యమంత్రి గారు అడిగిన వెంటనే ప్రధాని మోడీజీ అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు మంత్రి నారాయణ అధ్వర్యంలో అమరావతి పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి.

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ

**ప్రజా ప్రభుత్వం విధానం.**

స్త్రీ శక్తి అంటే నాకు మొదటి గుర్తు వచ్చే మొదటి పేరు నిర్మలా సేతారామన్. ఇప్పుడు ఆవిడ ఎంత ప్రశాంతంగా ఉన్నారో.. పార్లమెంట్ లో పూర్తి భిన్నంగా ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపిస్తారు. మహిళలు ఎలా ఉండాలో ఆమెను చూస్తే అర్థమవుతుంది. ఆవిడ రికార్డులు ఎవరు బద్దలు కొట్టలేరు. ప్రపంచం లో అనేక మంది మహిళలు ఆర్దికశాఖ మంత్రులుగా ఉన్నారు. కానీ మన నిర్మలా సేతారామన్ గారు అందరి రికార్డులు బద్దలు కొట్టారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆవిడ జీవితం మనకి ఒకపాఠం. లండన్ లో హెబిటేట్ అనే ఒక గృహాలంకరణ దుకాణంలో ఆమె ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించారు. 2008 లో బిజెపిలో చేరి అధికార ప్రతినిధి గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి అయ్యారు, ఆ తర్వాత కేంద్ర ఆర్దిక శాఖ మంత్రి అయ్యారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా ప్రకటిస్తుంది. అందులో మన నిర్మలా సేతారామన్ వరుసగా 6 సార్లు శక్తివంతమైన మహిళలు గా నిలబడ్డారు. ఎంత ఎదిగినా సింపుల్ గా ఉండటం మేడమ్ ను చూసి నేర్చుకున్నాను. చేనేత చీరల్ని ప్రమోట్ చేస్తారు. అనేకసార్లు మంగళగిరి చీరలు కూడా ప్రమోట్ చేశారు. అందుకు మేడమ్ కి మంగళగిరి చేనేతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే జిఎస్ టి 2.0 సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కలిసి రాష్ట్రానికి సాయం చెయ్యాలని కోరినా వెంటనే స్పందించే అండగా నిలచారు మన నిర్మలా సేతారామన్ . ఆగిపోయిన అమరావతి పనులను సరైన దారిలోపెట్టి అవసరమైన ఆర్థికవనరులు అందించారు. పోలవరాన్ని గతంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి, కాఫర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన కాంపొనెంట్స్ ని దెబ్బతీస్తే... ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి సరైన దారిలో పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు అర్ధరాత్రి 12గంటల సమయంలో ముఖ్యమంత్రితో మీటింగ్ పెట్టి నిధులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను సరైన దారిలో పెట్టారు. ఈరోజు ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది, దానికి కారణంగా భారతదేశంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇన్వెస్టిమెంట్. ఇప్పుడు అందరూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గూగుల్ విశాఖకు రావడానికి అండగా నిలబడి అవసరమైన భరోసా అందించారు నిర్మలా సీతారామన్ . ఆమె అండగా నిలవడం వల్లే అనుకున్న పనులు చేయగలుగుతున్నాం.

# విద్యార్థులను చూసైనా జగన్ అసెంబ్లీకి రావాలి

**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు హితవు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28:** రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థులు ఇటీవల అమరావతిలో అసెంబ్లీలో నిర్వహించిన మాక్ అసెంబ్లీని చూసి జగన్ నేర్చుకోవాల్సింది చాలా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉన్న గత ఐదేళ్లు అసెంబ్లీని కౌరవ సభలా నిర్వహించిన జగన్ నియంతలా పాలన సాగించారని మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే ప్రపంచాన్ని చూస్తున్న చిన్నారి విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ జగన్ వంటి వారికి కనువిప్పు కలగాలన్నారు. అసెంబ్లీని ఎలా నిర్వహించాలి, ప్రతిపక్షంలో ఎలా వ్యవహరించాలో తెలుస్తుందన్నారు. విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసి జగన్ నేర్చుకోవాలని సూచించారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని వేతనంగా తీసుకుంటున్న జగన్ ఇప్పటికైనా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. సభ వెలుపల మాట్లాడడం కంటే ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధిగా అసెంబ్లీకి హాజరై చర్చించడం ముఖ్యమని ఆదిరెడ్డి అప్పారావు హితవు పలికారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# 10 వ తరగతి ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక ప్రణాళికలను అమలు చేయాలి






**జిల్లా విద్యా శాఖ సమీక్ష లో కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28**
పదవ తరగతి పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక అకాడమిక్ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ పనితీరుపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ దిశగా ఉపాధ్యాయులు తరగతి వారీగా విద్యార్థుల అభ్యాస స్థాయిని విశ్లేషించి, ఏ బి గ్రేడ్‌ల్లో ఉన్నవారికి ప్రోత్సాహం, సి డి గ్రేడ్‌ల్లో ఉన్నవారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలన్నారు. తద్వారా 10 వ తరగతిలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించటం సాధ్యమని స్పష్టం చేశారు.
ప్రతి విద్యార్థికి అపార్ ఇ డి తప్పనిసరిగా ఉండాలనీ, ఆధార్ ఆధారిత విద్యార్థి వివరాల అప్డేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 1,684 పాఠశాలల్లో మొత్తం 3,13,958 మంది విద్యార్థులలో ఇప్పటివరకు 2,86,311 మంది విద్యార్థులకు అప్డేషన్ 91.51 శాతం పూర్తయిందని తెలిపారు. పూర్తి శాతాన్ని చేరేందుకు గ్రామ, వార్డు సచివాలయాల వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్ సిబ్బందిని సమన్వయంతో వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 5 వ తేదీన ప్రతి పాఠశాల పరిధిలో మెగా పి టి ఎం 3.0 కార్యక్రమాన్ని శ్రద్ధతో, ప్రజాప్రతినిధుల సమక్షంలో, డైవర్షన్ లేకుండా విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. తల్లిదండ్రులతో విద్యార్థుల అభ్యాస స్థాయి, ప్రగతి నివేదికలు, తదితర లక్ష్యాలలో పురోగతి, కెరీర్%-%కౌన్సెలింగ్ వీడియోలు, టిఎల్ఎం%-%కిట్ల ప్రదర్శనలు ఒకే వేదికపై సమగ్రంగా తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం %-%పాఠశాల పురోగతికి కీలకం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి తరగతి గదుల్లోనే కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు తల్లితండ్రులతో వ్యక్తిగతంగా చర్చించి వారి పిల్లల పురోగతి పై ఒక అవగాహనకి రావాలన్నారు. అవసరమైన సహకారం, హెల్త్ కార్డ్ వివరాలు, నిపుణ లక్ష్యాల అంశాలను క్లియర్‌గా తెలియజేయాలని కలెక్టర్ కోరారు.. పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే 10వ తరగతి ఫలితాల్లో గుణాత్మక మార్పు సాధ్యం అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసు దేవరావు, ఎస్ ఎస్ ఏ పిడి ఎస్ సుభాషిణి, డిప్యూటీ డి ఈ వో దిలీప్, డివిజనల్ , మండల విద్యా అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు మరియు ఇతర విద్యా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సామర్లకోట మండలాన్ని పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌కు బదిలీ చేస్తూ గెజిట్ విడుదల

**30 రోజుల్లో అభ్యంతరాలు సమర్పించాలి: కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 28:** కాకినాడ జిల్లా పరిధిలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ రెవెన్యూ డివిజన్ నుండి పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ప్రకటించారు. ఈ మార్పు నేపథ్యంలో ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలు ఉంటే వాటిని 30 రోజులలోపు లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆయన సూచించారు. కలెక్టర్ కార్యాలయానికి పంపిన ప్రతీ అభ్యంతరాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే విజయమే అలవాటవుతుంది



**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 28:** విద్యార్థి దశ నుండి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయాన్ని ఒక అలవాటుగా మార్చు కుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న కాకినాడ జిల్లా విద్యార్థులతో ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గైడ్ టీచర్లతో కలిసి వచ్చిన 8 మంది విద్యార్థులను కలెక్టర్ షణ్మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్‌లతో కలిసి అభినందించారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి వారు మాక్ అసెంబ్లీలో పొందిన అనుభూతిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర మంత్రులను స్వయంగా కలవడం, అసెంబ్లీ విధివిధానాలను ప్రత్యక్షంగా గమనించడం, బిల్లు ప్రవేశ పెట్టడం నుంచి గవర్నర్ ఆమోదం వరకు జరిగే ప్రక్రియలను తెలుసుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించిందని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్రంలోని 175 మంది ఎమ్మెల్యేలలో తమకు ఈ అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమాజంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న జిల్లాకు చెందిన 8 మంది విద్యార్థులు చక్కటి ప్రదర్శన చేయడం గర్వకారణమన్నారు. చిన్నప్పటి నుంచే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విజయం అలవాటుగా మలచుకోవాలని సూచించారు. విద్యతో పాటు సమాజం, పరిసరాల పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రేరేపించారు. తరువాత మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులను, గైడ్ టీచర్లను కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మాక్ అసెంబ్లీకి హాజరైన విద్యార్థులు: ఎస్. స్వాతి (స్పీకర్ – ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏపీ మోడల్ స్కూల్ శంకవరం), పి. సత్యవెంకట్ (తుని ఎమ్మెల్యే – జడ్పిహెచ్ఎస్ బెండపూడి), బి. మానస (పిఠాపురం ఎమ్మెల్యే – జడ్పిహెచ్ఎస్ నాగులపల్లి), ఐ. అవినాస్ (కాకినాడ రూరల్ ఎమ్మెల్యే – జడ్పిహెచ్ఎస్ గొల్లప్రోలు), జి. శివరాజేష్ (పెద్దాపురం ఎమ్మెల్యే – జడ్పిహెచ్ఎస్ ఉండూరు), ఎం. జాహ్నవి (కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే – మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్, చర్చి స్క్వేర్), బి. సత్య రామాంజనేయులు (జగ్గంపేట ఎమ్మెల్యే – జడ్పిహెచ్ఎస్ తామరాడ), పి. శివ (జడ్పిహెచ్ఎస్ చిత్రాడ). గైడ్ టీచర్ డీవీవీ అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మాల-మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు తగదు






- దర్శకుడు గీత కృష్ణ, యూట్యూబ్ యాంకర్‌పై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- కాకినాడలో ఐక్యవేదిక ఆందోళన

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 28:** మాల–మాదిగ సంఘాలపై సినీ దర్శకుడు గీత కృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన దళిత–గిరిజన, బీసీ–ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు గోపీకృష్ణతోపాటు ఆ వ్యాఖ్యలను అడ్డుకోకుండా ప్రోత్సహించిన తెలుగు రాజ్యం యూట్యూబ్ ఛానల్ యాంకర్‌పై కూడా వెంటనే ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జగన్నాథపురం ఘాటీ సెంటర్‌లో శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, ఊరేగింపు జరిగింది. ముగ్గుపేట, బాపూజీనగర్, కుంతీదేవిపేట, గోలీలపేట, వలందపేట ప్రాంతాల దళిత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గీత కృష్ణ వ్యాఖ్యలు దుష్ప్రచారం, కుల విద్వేషాలకు దారితీస్తున్నాయని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ“రిజర్వేషన్ల అసలు ఉద్దేశం, చరిత్ర తెలియక గీత కృష్ణ చేస్తున్న వ్యాఖ్యలు అసత్యం, అహంకారం, కుల దురహంకారానికి నిదర్శనం అని గుర్తు చేశారు. మాల–మాదిగలు‘అడుక్కునేవారు, చెత్త వెదవలు’ అనేలా మాట్లాడడం శోచనీయం. రిజర్వేషన్‌తో ఎదిగిన ఎస్సీ డాక్టర్లు, ఇంజనీర్లను అవమానించడం చట్టవిరుద్ధం” అని తెలిపారు. గీత కృష్ణను అడ్డుకోకుండా, అతని మాటలను ప్రోత్సహించిన యాంకర్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పోలీసు వారిద్దరి పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘాటీ సెంటర్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన ఐక్యవేదిక కార్యకర్తలు టౌన్–1 పోలీస్‌స్టేషన్ చేరి గీత కృష్ణ, యూట్యూబ్ యాంకర్‌పై ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసారు. సీఐ అందుబాటులో లేకపోవడంతో, స్టేషన్‌లో ఉన్న ఏఎస్ఐకి ఫిర్యాదు పత్రం అందజేశారు. సీఐతో ఫోన్ ద్వారా మాట్లాడిన నాయకులు“ఇలాంటి అంశాలపై ప్రతిపాడులో, ధవలేశ్వరం స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి” అని గుర్తుచేస్తూ, ఇదే విధంగా ఇక్కడ కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అనంతరం, గీత కృష్ణ దిష్టిబొమ్మ దహనం చేశారు. దళితులను అవమానించే వారికి శిక్ష తప్పదు” అంటూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో భద్రం మాస్టారు, పలివేల నవీన్, ఫేక్ హుస్సేన్, సలగాలవిజయ్‌కుమార్, సిద్ధాంతపు రాజు, నందికి వీరబాబు, ఊబ శ్రీను, సాపే సుధాకర్, బండి యాదగిరి, బండి బాల, కొమ్ముకూరు నాగేశ్వర రావు, పెదపూడి సామేలు, గడ్డం రవి, ఏడిద లాజరు, తాతపూడి అప్పారావు, కోరుమిల్లి శేషు, పి. సుధాకర్, అర్జున్‌రావు, భీమరాజు, ఆవుపాటి ఉమాశంకర్, పువ్వుల భాస్కరరావు, మిర్యాల వీరబాబు, రేచల్ పేట పెద్దలు, నరుకుర్తి పకీరు, బొడ్డుపాటి ప్రసాద్, పలివెల రమణ, దుర్గ, పెంటా శివతాతరావు, పలివెల అనిల్, నరుకుర్తి దాసు, ఏలీషా, కొమ్ముకూరి సత్తిబాబు, తుమ్మలపల్లి సంతోష్, మిర్యాల కుమార్, పైడిమల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రవితేజ ప్రియా భవానీ శంకర్ సినిమా షూటింగ్ సందడి

**చింతూరు పెన్ పవర్ నవంబర్ 28:** మోతుగూడెం గ్రామ సమీపంలోని అందమైన జలపాతం, నదీ తీరం ప్రాంతాల్లో హీరో రవితేజ, హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ జంటగా నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేడెక్కుతోంది. ప్రకృతి సోయగాలతో నిండిన ఈ ప్రాంతంలో పలుసన్నివేశాలను బృందం చిత్రీకరిస్తోంది. హీరో హీరోయిన్లతో కలిసి జలపాతం, నదీకొడుకు వద్ద ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించగా, మరికొన్ని రోజులు కూడా ఇదే ప్రాంతంలో షూటింగ్ కొనసాగనున్నట్లు యూనిట్ సభ్యులు తెలిపారు. షూటింగ్ జరుగుతోందని తెలుసుకున్న స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రాంతమంతా కోలాహలంగా మారింది.



# స్కూల్, కాలేజీ బస్సులపై రవాణా శాఖ ఆకస్మిక తనిఖీలు





* నిబంధనలు పాటించని 15 బస్సులకు నోటీసులు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 28.** విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ అధికారులు శుక్రవారం ఉదయం తాడేపల్లిగూడెం పరిధిలోని స్కూల్, కాలేజీ బస్సులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 35 బస్సులను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్.ఎస్. నాయక్ మాట్లాడుతూ, నిబంధనలు పాటించని 15 బస్సులను గుర్తించి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని తెలిపారు.

తనిఖీల్లో భాగంగా పలు బస్సుల్లో గడువు తీరిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్, గ్యాస్ లేని సిలిండర్లు, తెరుచుకోని అత్యవసర ద్వారాలు ఎమర్జెన్సీ ఎగ్జిట్ , ప్రమాద సమయంలో అద్దాలు పగలగొట్టేందుకు కావాల్సిన హామర్లు లేకపోవడం వంటి తీవ్రమైన లోపాలు గుర్తించబడ్డాయి.

అత్యవసర ద్వారాలు సరిగా పనిచేయకపోవడం పై ఆర్టీవో అధికారులు డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రమాద సమయంలో రక్షణ చర్యలు, బస్సుల్లో అందుబాటులో ఉండవలసిన భద్రతా సామగ్రి వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే బస్సు డ్రైవర్లకు ప్రత్యేక సూచనలు చేశారు.

గుర్తించిన లోపాలను 5 రోజుల్లో పూర్తిగా సరిచేసి ఫిట్‌నెస్ పునరుద్ధరించాలి. లేదంటే సంబంధిత బస్సులను సీజ్ చేస్తాము అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్.ఎస్. నాయక్ హెచ్చరించారు.

ఈ స్పెషల్ డ్రైవ్‌లో భీమవరం అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్రేయపురంలో రైతన్నా మీకోసం కార్యక్రమం

* పంచసూత్రాలతో రైతు బలోపేతం లక్ష్యం
* ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబరు 28:** వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. శుక్రవారం ఆత్రేయపురంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని ఆయన రైతులతో మమేకమయ్యారు. వ్యవసాయ శాఖతో కలిసి కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు.నీటి భద్రత, డిమాండ్‌కు అనుగుణమైన పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతుఈ అయిదు అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రకృతి సేద్యం, సేంద్రీయ వ్యవసాయంతో భూసార పరిరక్షణ, ఆరోగ్యకర ఆహారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. పెట్టుబడి సాయం విషయంలో అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకాల కలయికగా ఇప్పటికే రైతులకు రూ.14 వేల సాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని విమర్శించారు.

రైతు రాజుగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఎండిఓ వెంకట రామన్, తాసిహల్దారు టి రాజేశ్వరరావు, కాయల జగన్నాథం, జక్కంపూడి బాలాజీ, ముళ్ళపూడి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా, బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుడ్ వేవ్స్ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం

## సహకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 28.** తాడేపల్లిగూడెం రామారావుపేటలోని ఫుడ్ వేవ్స్ రెస్టారెంట్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. వంటశాలలో వంట జరుగుతున్న సమయంలో నూనె ముకిడి (%ాఅశ్రీ ఎబతీర్%) కారణంగా మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో రెస్టారెంట్ లో ఉన్న సిబ్బంది ఆందోళనకు గురయ్యారు.

సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక కేంద్ర సిబ్బంది సహకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. సకాలంలో ఫైర్ సర్వీస్ స్పందించడం వలన ఎటువంటి ఆస్తి నష్టం లేకుండా, అలాగే ఎవరికి ఎలాంటి గాయాలు కాకుండా ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపింది.

ఈ సందర్భంగా ఫైర్ ఇన్స్పెక్టర్ కె.వి. మురళి కొండ బాబు మాట్లాడుతూ, హొటళ్లు మరియు ఇండ్లలో వంట సమయంలో గ్యాస్, నూనె సంబంధిత ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, గ్యాస్ లీకేజ్ అలారం, సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని సూచనలు చేశారు.

అగ్నిప్రమాదం వంటి సమయంలో వెంటనే ఫైర్ సర్వీస్‌కు కాల్ చేయడం ద్వారా పెద్ద ప్రమాదాలు నివారించవచ్చు అని పిలుపునిచ్చారు.

# ఆత్రేయపురం ప్రజాదర్బార్‌కు విశేష స్పందన




కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబరు 28 :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌కు ఆత్రేయపురంలో విశేష స్పందన లభించింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజలతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు.అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ వినతులను సమర్పించగా, మొత్తం 311 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తెలిపిన అనేక సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించారు. ప్రజా దర్బార్ వేదికను అందరూ సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు నేరుగా చెప్పాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారులుగా ఉండాలని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు?? కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో మహిళలు వెదురు ఉత్పత్తులతో ఆర్థిక అభివృద్ధి ఎలా సాధించాలి అన్న దానిపై అవగాహనకార్యక్రమం...





**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 28 :** ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళల వెదురు ఉత్పత్తులతో ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా మరియు ఫారెస్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటుకు సంబంధించిన ఓరియెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమం ఐటిడిఎ రంపచోడవరం పరిధిలో అడ్డతీగల వై టి సి లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదురు మరియు చిన్న తరహా అటవీ ఉత్పత్తులు ఎలా సేకరించాలి అనే దానిపై అవగాహన కల్పించారు.

ఈ ట్రైనింగ్ లో ముఖ్య అతిథిలుగా ఐటిడిఎ అధికారులు, సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి మరియు ఫారెస్ట్ అధికారులు , వెలుగు ఏ పి డి దేగాలయ్య , అడ్డతీగల ఎంపీడీవో ఏ.వి. వి కుమార్ ,అధికారులు హాజరయ్యారు .

పంచాయతీ సెక్రటరీలు, గిరిజన మహిళలు, పిసా కమిటీ ప్రసిడెంట్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎస్ బి టీమ్ జిల్లా కార్యదర్శి జె . నాని బాబు మరియు క్లస్టర్ కోఆర్డినేటరులు సత్యప్రసాద్, హారిక, సాయికిశోర్, భార్గవ్ లు పాల్గొన్నారు.ద

# సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 28.** నియోజకవర్గం లోని నల్లజర్ల గ్రామ శివారులో ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు శుక్రవారం దర్శించుకున్నారు. షష్టి ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకుని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని దృష్టిలో అందరూ సమానమేనని ఆయనపై ప్రతి ఒక్కరు భయభక్తులు కలిగి ఉండాలని అన్నారు. ఆధ్యాత్మికంగా ఉండడం వల్ల శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు భగవంతుని సేవలో ఉండడం మంచిదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటిని ఆలయ ప్రత్యేక కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట స్థానిక కూటమి నాయకులు, భక్తులు ఉన్నారు.

# మహిళా విద్యా ప్రదాత జ్యోతిబాపూలే. హెచ్ఎం బాబురావు



**గోపాలపురం పెన్ పవర్, నవంబర్ 28.** భారత ప్రథమ సామాజికవేత్త జ్యోతిబాపూలే అని వేళ్ళచింతల గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాపాక బాబురావు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మహిళలకు విద్యను దానం చేసింది పూలే దంపతులు అన్నారు. ఉద్యమకారునిగా సంఘ సేవకులుగా ఆయన సేవలు వెలకట్టలేని కొనియాడారు. సమాజ లో కులవివక్షత, అంటరానితనం పై పోరాటం చేసిన యోధుడు అన్నారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు కోసం నిరంతరం శ్రమించారన్నారు. నేటి యువత అయిన ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూబచర్ల డైట్ కళాశాల శిక్షణ ఉపాధ్యాయురాలు ఎల్ ఝాన్సీరాణి, సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యం నిమిత్తం పాత్రికేయునకు ఆర్థిక సహాయం. జగదీశ్వరి

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 28.** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీసం మానవ ధర్మమని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. స్థానికంగా ఉండే ఒక పాత్రికేయుడుకు ద్విచక్ర వాహన ప్రమాదంలో తనకు దెబ్బ తగిలింది అన్నారు. వైద్యుల సూచన మేరకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. అయితే విషయం తెలుసుకున్న జగదీశ్వరి విజయ్ దంపతులు బాధితుడిని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ సాటివారికి సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం దాగి ఉందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటే ఆ భగవంతుడు మనకి ఆయురారోగ్యాలు ఇస్తారన్నారు. ఒక్కరు మానవత్వంతో మెలుగుతూ సాటివారికి సహాయపడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పాత్రికేయుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. విధి నిర్వహణలో భాగంగా రేయింబవళ్ళు తేడా లేకుండా వార్త సేకరణ కోసం బిల్లుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అటువంటి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తా అన్నారు.

## బిళ్లకుర్రులో భక్తి నిర్మాణం.. మహాదేవస్వామి ఆలయానికి 1.10 కోట్ల





**కొత్తపేట,పెన్ పవర్,నవంబరు28:**కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో మహాదేవస్వామి ఆలయ నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.దేవాదాయశాఖ సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1 కోటి విడుదల కాగా, నల్లంపల్లంరాజు, సుబ్బాయమ్మ దంపతుల కుమారులు ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు కుటుంబ సభ్యులు అందించిన రూ.10 లక్షల మ్యాచింగ్ గ్రాంట్‌తో మొత్తం రూ.1.10 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి భక్తులకు సౌకర్యాలు మరింతగా మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, పాలూరి సత్యానందం, గనిశెట్టి వీరేష్, ధరణాల రామకృష్ణ, కముజు గంగాధర్, బండారు వీరబాబు, చిత్రాపు ఆనంద్, వాకాడ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 29.**
తూర్పుగోదావరి జిల్లాఎస్సీ ఎస్టీవిద్యుత్ ఉద్యోగుల రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోపాలపురం కి చెందిన చింతలపూడి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గం ఎన్నిక రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఇంజనీరింగ్ భవనంలో నిర్వహించారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, రీజనల్ కార్యదర్శి నేతుపూరి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేశానన్నారు. విద్యుత్ ఉద్యోగుల ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నిక అయ్యానని సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్ని కేవలం పట్ల గోపాలపురం ఏడిఈ రవిశంకర్, దేవరపల్లి ఏఈ చిలక వెంకట్రావు, నిడదవోలు సంఘ అధ్యక్షులు కెవి సుబ్బారావు, కార్యదర్శి చిన్ని బంగార్రాజు, ఎర్నగూడెం లైన్మెన్ పంతగాని మోహన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## స్టడీ మెటీరియల్ నీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 28:** చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. శుక్రవారం బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విజయకేతనం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం కోసం క్రమశిక్షణ లక్ష్యసాధనకు నిబద్ధత ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినందుకు ప్రభుత్వం నాణ్యమైన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కే శ్రీనివాస్, బుచ్చి దొర, పాఠశాల సిబ్బంది నాయకులు గుడిల్లి లక్ష్మీనారాయణ ,సిరిబత్తుల మధు, తదితరులు పాల్గొన్నారు.

# దారపల్లికి మోక్షం, కొత్తూరు ప్రజా దర్బార్.





**రౌతులపూడి పెన్ పవర్ నవంబర్ 28:**రౌతులపూడి మండలం ఎం కొత్తూరు సెంటర్ నుండి ఉప ప్రణాళిక మైదాన ప్రాంతమైన దిగువ దారపల్లి గ్రామం వరకు 2.5 కి.మీ బీటీ రహదారి నిర్మాణానికి. శుక్రవారం లోక్‌సభ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.
ఎమ్మెల్యే సత్యప్రభ గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్య పరిష్కార దిశగా ముందడుగు పడిందని తెలిపారు. ఈ రహదారి పూర్తయితే ఉప ప్రణాళిక ప్రాంతమైన దిగువ దారపల్లికి వ్యవసాయం, విద్యా ,వైద్య తదితర సంబంధిత రాకపోకలు కొనసాగించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.
నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గిరిజన గ్రామానికి, రోడ్డు నిర్మాణాలు చేపట్టి, రహదారి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.
1.95 కోట్లు వ్యయంతో చేపట్టిన ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.
అనంతరం
ఎం.కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో నియోజకవర్గం నలు మూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, వారి సమస్యలను వెల్లడించారు. వచ్చిన ఫిర్యాదులలో అధిక శాతం సమస్యలను ఎమ్మెల్యే సత్య ప్రభ సంబంధిత అధికారులతో మాట్లాడి వెను వెంటనే సమస్యలను పరిష్కరించారు.
వేదిక నుండి పరిష్కారం కాని సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఫిర్యాదుదారులకు సభాముఖంగా హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే సత్యప్రభను పలువురు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, పర్వత సురేష్ , పైల సాంబశివరావు, ఎంపీపీ రాజ్యలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ, సత్రం చైర్మన్ చంద్రమౌళి, టిడిపి యువ నాయకుడు గవిరెడ్డి గురునాథ్ మరియు కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా రామసేన కార్యాలయం ప్రారంభం..

ప్రారంభించిన రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల...





**కోరుకొండ, పెన్ పవర్,నవంబర్ 27:** రామసేన సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత విస్తృతం చేయడానికి కోరుకొండలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ, రామసేన కార్యాలయాన్ని రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం రాత్రి నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోరుకొండ ప్రాంతం ఎన్నో ప్రసిద్ధి, విశిష్టమైన దేవాలయాలకు నిలయమన్నారు. రామసేన సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, పేద ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం కోరుకొండ గ్రామంలో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. రామసేన సంస్థను స్థాపించి గోకవరం గ్రామం నుండి గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నో విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కోరుకొండ మండలంతో పాటు సీతానగరం రాజానగరం, రాజమండ్రి, పలు దూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ వద్దకు వస్తూ, పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అటువంటి వారి సౌలభ్యం కోసం కోరుకొండలో కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తమ సేవా కార్యక్రమాల కోసం నియోజవర్గం ప్రజలు గోకవరం రావాల్సిన పనిలేదని, కోరుకొండ కార్యాలయం నుంచి సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే అధిష్టానం ఆదేశిస్తే భారతీయ జనతా పార్టీ కార్యాలయంగా మార్చడానికి తమకు అభ్యంతరం లేదన్నారు. కోరుకొండ ప్రాంతంలో ఉన్న బీజేపీ నాయకులతో కలిసి పనిచేస్తూ, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దడా వెంకన్న దొర, కర్రిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, వీరాంజలి, కటకం చలం, నీరుకొండ బాబ్జి, నాయుడు, మాతా సీతారాముడు' దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహ మూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, రాయపాటి సత్యనారాయణ, అన్నం చెల్లరావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, మందపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 28:** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని ఎస్సై వి క్రాంతి కుమార్ సూచించారు. శుక్రవారం జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్కో చట్టం, సైబర్ నేరాలు నియంత్రణ పై విద్యార్థులు అవగాహన ఉండాలని సూచించారు .ఎక్కడైనా అపాయం జరిగితే శక్తి యాప్ ఉపయోగించే విధానం సూచించారు. చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. చట్టాలపై అవగాహన చేసుకుని చదువును కొనసాగించాలని అన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ థీమ్-5పై వెలుగు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 28**రాష్ట్ర ప్రభుత్వం సూచించిన క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ థీమ్-5 పై అవగాహన కల్పించేందుకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం, పచ్చదనం-పరిశుభ్రత ప్రాముఖ్యతపై వివరించారు. ప్రతీ గ్రామంలో ప్రజలకు అవగాహన చొరవ తీసుకుంటే గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పాటవుతుందని తెలిపారు.కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మాత భారతి, డిప్యూటీ ఎంపీడీఓ,చక్రపాణి, వెలుగు శాఖ ఏపీఎం రాము, వెలుగు సీసీలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున దుప్పట్లు పంపిణీ

**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 28:**శీతాకాలం సందర్భంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ పై జీవనం సాగిస్తున్న 20 మంది యాచకులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున దుప్పట్ల పంపిణీ చేయడమైనది సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సనపల రాజశేఖర్ మాట్లాడుతూ కష్టాల్లోనూ, ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు పేదలకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి అప్పన వీర హనుమంతురావు, తలారి రామ్మోహన్, అంకెం సురేష్ తదిరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ కాకినాడ లక్ష్యంగా శానిటేషన్ పనుల పరిశీలన -ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 28:**కాకినాడ నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల స్వచ్ఛతకు కట్టుబడి ఉండాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. శుక్రవారం బాలాజీ చెరువు ప్రాంతం, 36వ సర్కిల్ 11వ డివిజన్‌లో శానిటేషన్ పనులను ఆయన సమీక్షించారు.ప్రతి ఇంటిలో తడి %-% పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేసి సేకరణ సిబ్బందికి అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానికులు సూచించిన కాల్వ సమస్యను వెంటనే పరిశీలించి, ఇంజినీరింగ్ శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తరువాత వార్డులో త్రాగునీటి నాణ్యతను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. జగన్నాథ పురం ఎటుమొగలోని వెహికల్ యార్డ్‌ను పరిశీలించిన ఆయన, చెత్త సేకరణ వాహనాలు సమయానికి తిరగడం, వాహనాల ఫిట్‌నెస్ నిర్ధారించటం వంటి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. వాహనాల పర్యవేక్షణ కోసం కొత్త సాఫ్ట్‌వేర్‌ను అమలు చేసినట్లు తెలిపారు. కాకినాడను మరింత సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అత్యవసరమని ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ



సుధాకర్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ ధర్మజీ, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల స్థిర జీవన ప్రణాళికల పై రెండు రోజుల శిక్షణ తరగతులు

## రాష్ట్ర గిరిజన సంక్షేమ సంచాలకులు భార్గవి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్28**

గిరిజనుల వాతావరణ రక్షణ , వారికి స్థిర జీవనోపాధి కోసం రాష్ట్ర స్థాయి రెండురోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ డైరెక్టర్ శ్రీమతి ఎస్. భార్గవి తెలిపారు. రాష్ట్ర స్థాయి రెండురోజుల వర్క్‌షాప్ ను లయ, గిరిజన సంక్షేమ శాఖ, ఈ ఎఫ్ ఎస్ టి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక లీలా పావిలియన్ హోటల్ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు కార్యక్రమానికి గిరిజన సంక్షేమ డైరెక్టర్ శ్రీమతి ఎస్. భార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ భార్గవి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు పంచాయతీ స్థాయికి చేరేలా సులభమైన, అమలు చేయగలిగే చర్యల ప్రణాళికలు సిద్ధం చేయాలని, అమలు చేయాల్సిన అవసరాన్ని ఆమె బలంగా ప్రస్తావించారు. స్థానిక జ్ఞానం, సహజ వనరుల వినియోగం, శాఖల మధ్య సమన్వయం, గిరిజనుల జీవనోపాధిని రక్షించే చర్యలు తీసుకోవాలని ఆన్నారు.

మొదటి రోజు ప్రధాన అంశాలపై ...

మొదటి రోజు ప్రధాన అంశాలపై వక్తలు వారి అనుభవాల్ని తెలిపారు. వాతావరణ ప్రమాదాల అంచనా, పర్యావరణ దుర్బలతపై సూచనలను పంచాయతీ స్థాయికి తగ్గట్టు మార్చి ఉపయో గించాలన్నారు. వ్యవసాయం, నీటి వనరులు, అడవులు, సాంప్రదాయ జీవనోపాధిపై సూచనలను శిక్షణలో ఉన్న అధికారులే తమ ప్రాంతాల్లో వెంటనే అమలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.

కలప-రహిత అటవీ ఉత్పత్తులు స్థిర వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, యువత%-%మహిళల నైపుణ్యాభివృద్ధిపై గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు , వాటిపై వచ్చిన అన్ని అభిప్రాయాలు, స్థానిక అనుభవాలు, గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రతిబింబించేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

రెండోవ రోజు శిక్షణలో సంసిద్ధత తో రావాలని...

రెండోవ రోజు శనివారం శిక్షణలో ప్రధానంగా చేపడుతున్న అంశాలను కూడా ముందుగానే సమావేశంలో తెలియజేశారు. వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన తో సంసిద్ధత తో రావాలని తెలియ చేశారు. పంచాయతీ స్థాయి వాతావరణ అనుకూల ప్రణాళికలు రూపకల్పన, ఎకో-టూరిజం అవకాశాలు, జీవవైవిధ్య సంరక్షణ, గిరిజన ప్రాంతాలకు సరిపోయే స్థిర జీవనోపాధి నమూనాలు, శాఖల సమన్వయంతో ప్రణాళికలు, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం పై సూచనలతో రావాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, మాజీ ఎంపీపీ హిమారక నీలకంతేశ్వర రావు , మాజీ సర్పంచ్ బి. దుర్గారావు , గిరిజన నాయకులు కె. ప్రభావతి , పి. బొంజుబాబు, మాజీ సర్పంచ్ ఆందల మంగిరెడ్డి శారంకోట అబ్బైరెడ్డి, కాథుల సగ్గిరెడ్డి , మారిగెలా నర్సమ్మ , ఉద్యాన పరిశోధన కేంద్రం కు చెందిన వెంకయ్య పులివర్తి డా. రాజేంద్రప్రసాద్ , ఎల్ ఆర్ బీ పత్రుడు , ఎం. పెద్దిరాజు , ఆర్. నాగేశ్వరరావు రవికుమార్ , కె. కోటేశ్వరరావు (లయ), డా. రాయుడు వేణుగోపాలరావు, జి జి సి వి. శ్రీనివాసరావు, శ్రీమతి సుమిత్ర, బి. సింహాచలం, పి. లక్కు, కె. జయప్రకాశ్, జి. బుల్లయ్య, కాంతా రావు తదితరులు పాల్గొన్నారు. తొలుత సంచాలకులు భార్గవి కి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి స్వాగతం పలికారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 12 మందికి జరిమానా,శిక్ష



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్ ఉత్తర్వులు ప్రకారము, ట్రాఫిక్ సి.ఐ ఎండి. అబ్దుల్ నబీ సారథ్యంలో నగరంలో, రోడ్ ప్రమాదాలను తగ్గించాలని ఉద్దేశంతో నగర ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో, త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 12 కేసులను నమోదు చేశారు. వాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులకు మూడవ అదనపు మొదటి తరగతి మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ సి రమ్య 12 మంది కి శిక్ష విధించారని సి.ఐ ఎండి. అబ్దుల్ నభి తెలిపారు. ఈ డ్రైవ్ లో ఏడు మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున రూ-70,000/- లు జరిమాన విధించారన్నారు. ఒక్కరికి ఒక రోజు , ఇద్దరికి రెండు రోజులు, ఇద్దరికి మూడు రోజులు చొప్పున జైలు శిక్ష విధించారన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిరోజు ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాది చేతల ప్రభుత్వం - అభివృద్ధే మా ధ్యేయం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ - నవంబర్ 28:**రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వమే చేతల ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.

శుక్రవారం అలంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సర్పంచ్ తాతపూడి ప్రగతి అధ్యక్షత వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

గత ప్రభుత్వ కాలంలో అధ్వానంగా ఉన్న రహదారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరమ్మత్తులు చేపట్టి, పడమరవిప్పరు, రాచర్లకొండేపాడు, జగన్నాథపురం రహదారులను నూతనంగా నిర్మించామని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రతిరోజూ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

గ్రామంలో ఐదు గృహాలకు విద్యుత్ సరఫరా సమస్యపై వెంటనే స్పందించి వారం రోజుల్లో విద్యుత్ పునరుద్ధరణ చేస్తామని, అవసరమైతే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వ విధానాల ప్రకారం స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు.

గ్రామ అభివృద్ధికి కావాల్సిన రహదారులు, డ్రైనేజీలు, పైప్ లైన్ల వివరాలు అంచనా వేసి సమర్పిస్తే అన్నీ అమలు చేస్తామని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కింద కొత్త పైప్ లైన్ల ఏర్పాటుకు ?13.70 లక్షలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు.

పథకాల వివరాలు వెల్లడి చేస్తూ

గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో 1000 పెంచిన పెన్షన్ ను, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మరో 1000 పెంచామని అన్నారు.

అలంపురం గ్రామంలోనే ప్రతినెల 35 లక్షల పెన్షన్లు పంపిణీ అవుతున్నాయని వివరించారు.

తల్లికి వందనం పథకం కింద 548 మంది విద్యార్థులకు 71,24,000 జమచేస్తున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమం కింద 20 మందికి3 లక్షలు అందజేశామని వెల్లడించారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదటి విడత 24,84,000, రెండవ విడత ?24,54,000 మొత్తంగా 748 మంది రైతులకు జమ చేసినట్లు చెప్పారు.

పంచాయతీరాజ్ శాఖ పవన్ కళ్యాణ్ చేతిలో ఉండటంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకురాబోతున్నట్టు ఆయన తెలిపారు. పంట రోడ్ల నిర్మాణానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్నట్టు పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

డ్వామా ఏపీడీ మల్లికార్జున్, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, సొసైటీ చైర్ పర్సన్ పాడిచర్ల ప్రసాదు, ఎంపీటీసీలు పుష్ప, శ్రీదేవి, రాష్ట్ర ట్రైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, రాంప్రసాద్ చౌదరి, ధర్మేంద్ర, సుబ్బరాజు, రామ్‌లక్ష్మణ్, రాజేంద్ర ప్రసాద్, వెంకటరామయ్య, పుల్ల బాబి, సీఐ రవికుమార్, ఎస్సై స్వామి, సిపిడివో సరస్వతి, సూపర్వైజర్లు దుర్గాభవాని, అమెరికా రాజు, గ్రా. కార్యదర్శి బాలకృష్ణ, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాద బాధితులకు సేవా సంస్థ చేయూత

* మెర్లపాలెం గ్రామంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబరు28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మెర్లపాలెం గ్రామం అరుంధతీయపేటలో ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో రెండు తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమైన ఘటనపై బాధిత కుటుంబాలకు శ్రీ ఫ్రెండ్స్ సేవా సంస్థ తరపున ఆర్థిక సహాయం అందించారు. రావులపాలెంకి చెందిన ఈశ్వర రెడ్డి, తాడి సత్యనారాయణ రెడ్డి బాధితులకు పది వేల రూపాయలు అందజేశారు.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సేవా సంస్థ ముందుకు వచ్చిందని, భవిష్యత్తులో కూడా అవసరమైన స్థాయిలో సహాయం అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయుకులు రాఘవ బాధితులు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: నాయకుల స్పష్టీకరణ



**కాకినాడ రూరల్, పెన్ పవర్,నవంబర్ 28:**రైతుల సంక్షేమం, అభివృద్ధి ఒక్కటే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ, బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. రైతులు సుఖసంతోషాలతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వర రావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, బీజేపీ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలంలోని పండూరు, నేమం గ్రామాల్లో వ్యవసాయశాఖ నిర్వహించిన 'రైతన్న మీ కోసం'కార్యక్రమంలో నాయకులు పాల్గొని, ప్రతి ఇంటికి వెళ్లి రైతులతో ఆత్మీయంగా మాట్లాడారు. రైతుల సమస్యలు,అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతుల పెట్టుబడి సాయం నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం ప్రభుత్వం రైతులపట్ల ఉన్న ప్రతిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని, ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటూ మద్దతు ధర, సకాలంలో సాయం, ఆధునిక వ్యవసాయ విధానాలను అందుబాటులోకి తెస్తుందని భరోసా ఇచ్చారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సమర్థవంతంగా ఉపయో గించుకుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సహకరిస్తామని, ఏ ఇబ్బందైనా తమ దృష్టికి తీసుకు రావాలని ఆశించారు.కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, కూటమి నాయకులు చిలుకూరి రాం కుమార్, బొలిశెట్టి వెంకట రామకృష్ణ, బచ్చల కామేశ్వరరావు, దమ్ము నూకరాజు, ఇంజరపు సుబ్బరాయుడు, నండూరి సత్తిబాబు, పెండెం సత్యనారాయణ, పాలిక శివ, ములస బాబురావు,పెంకే సత్య నారాయణ, వ్యవసాయశాఖ అధికారులు, పండూరు, నేమం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్‌కు ప్రజల విశేష స్పందన



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 28:**జిల్లా ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార మార్గాలు చూపడంలో ముందుండే రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. శుక్రవారం ఆయన కార్యాలయంలో 32వ వారం ప్రజాదర్బార్ జరిగింది.జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, దివ్యాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్లు తదితర అంశాలపై మొత్తం 28 అర్జీలు అందాయి. అందులో 9 అర్జీలను రాజ్యసభ సభ్యుడు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి అదే సమయంలో పరిష్కరించడం విశేషం.ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్‌మూర్తి మరియు నాయకుడు న్యూటన్ ఆనంద్ మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రజాదర్బార్‌ను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, గత 31 వారాల్లో అనేక సమస్యలను విజయవంతంగా పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో జున్నూరు బాబ్జి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, హరి, డి.ఆర్.యు.సి.సి సభ్యులు ముత్యాల అనిల్, కొండబాబు, ఐటిడిపి నాయకులు పాలిక సతీష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత కోసం బాలికల వసతి గృహాలలో మహిళా వాచ్‌వుమెన్లు నియామకం

- విద్యార్థులతో కలసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న సహపంక్తి భోజనం
- గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్. భార్గవి సందర్శన





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28**
రూరల్ మండలం, బొమ్మూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు శ్రీమతి ఎస్. భార్గవి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల ఆవరణలో శానిటేషన్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం ఆమె దృష్టికి రావడంతో, వెంటనే సంబంధిత పంచాయితీ అధికారులను పిలిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ ఇంటి లో ఎంత పరిశుభ్రత పాటిస్తామో, విద్యార్థుల వసతి గృహాలలో అంతకంటే ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రత లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.
తరువాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో కలిసి సంచాలకులు పాల్గొన్నారు. ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, పౌష్టికాహారంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. "మీతో కలిసి సహభోజనం చేయడం ఆనందంగా ఉందని, మీ సమస్యలను తెలుసుకోవడానికే మీ మధ్యకు వచ్చానని విద్యార్థులకు తెలిపారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో సమగ్ర చర్చలు జరిపినట్లు ఆమె వెల్లడించారు. ముఖ్యమంత్రి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ విద్యార్థుల బాగోగుల కోసం చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు తెలియజేసిన సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పరిశుభ్రతపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని అన్నారు. బాలికల భద్రత కోసం వసతి గృహాల్లో మహిళా వాచ్‌వుమెన్లను నియమించనున్నట్లు పేర్కొన్నారు.
బోధన వృత్తి ధర్మమే అయినప్పటికీ, విద్యార్థులతో మమేకమవుతూ వారి ఆలోచనలు, అవసరాలు తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యమని ఉపాధ్యాయులతో అన్నారు. హెడ్‌మాస్టర్‌లు చీఫ్ వార్డెన్లుగా బాధ్యత వహిస్తూ ప్రతి రోజు తరగతులు పూర్తయ్యాక పిల్లలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.
సంచాలకులతో పాటు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవుడు ప్రకృతితో అనుసంధానమై జీవించాలి : స్వామి విశ్వనాథ భారతి

**పెన్ పవర్, ఉంగుటూరు - నవంబర్ 28:**కైకరం సుందర సీతారామస్వామి కళింగ రామాలయాన్ని పిఠాపురం శ్రీకృష్ణ దత్త విజ్ఞాన పీఠం స్వామి విశ్వనాథ భారతి శుక్రవారం సందర్శించారు. ఆలయ పురోహితులు స్వామీజీకి ప్రీతి పూర్వక స్వాగతం పలుకగా, రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తదనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ స్వామీజీ మాట్లాడుతూ
"మానవుడు ప్రకృతితో అనుసంధానమై జీవిస్తేనే జీవితానికి పరిపూర్ణత లభిస్తుంది. ప్రతి మనిషిలో దాగి ఉన్న ఆత్మశక్తులను సాధన, యోగ, ధ్యానం ద్వారా మేల్కొల్పాలి. ఆధునిక సమాజంలో వేగవంతమైన జీవనశైలితో వ్యాధులు పెరిగిపోతున్నాయి. జీవక్రియలను క్రమబద్ధీకరించి ఆరోగ్య సాధనలను అలవర్చుకుంటే శారీరక%-%మానసిక శ్రేయస్సు కలుగుతుంది" అని ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు.
ఆలయ ప్రాంగణం నిండా భక్తులు పాల్గొని స్వామీజీ ప్రవచనాన్ని ఆస్వాదించారు.



# బాదంపూడి మోడల్ స్కూల్‌లో ఎఫ్.ఎల్.ఎన్. సర్వే పరిశీలన

**పెన్ పవర్, ఉంగుటూరు - నవంబర్ 28:**ఉంగుటూరు మండలం బాదంపూడి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్. సర్వేను పరిశీలించేందుకు డైట్ కాలేజ్ అధ్యాపకులు లక్ష్మీ నారాయణ గురువారం సందర్శించారు.
సర్వే పనితీరును పరిశీలిస్తూ డైట్ స్టూడెంట్ భాగ్య సత్య వాణికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ
"ఈ సర్వే ద్వారా చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా 100 రోజుల రెడీనెస్ ప్రోగ్రాం అమలు చేయబడుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచే విధంగా కృషి చేయాలి" అని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేగాని రామకృష్ణ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి : తాడేపల్లి మోహన్ రావు




**పెన్ పవర్, ఉంగుటూరు - నవంబర్ 28:**విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలక దశ అని, మంచి భవిష్యత్తు కోసం ఈ సమయంలో ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాడేపల్లి మోహన్ రావు సూచించారు.
ఉంగుటూరు మానవత ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపురం హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస, దిశా నిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో విజయాలను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులు, అధ్యయన చిట్కాలు వివరించారు.
ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ "పరీక్షల్లో విజయం సాధించాలంటే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చదువులో ఏకాగ్రత కోసం సెల్‌ఫోన్లు, టీవీ, సోషల్ మీడియా వంటి దృష్టి మరల్చే విషయాల నుండి దూరంగా ఉండాలి" అని సూచించారు.
కార్యక్రమంలో పదవ తరగతిలో ప్రాభవాన్ని చూపుతున్న ముగ్గురు విద్యార్థులను కేతా నాగపావని, గొంతిన కావ్య, నెక్కల పూర్ణ సాహితిలను సత్కరించారు. వారికి ప్రశంసా పత్రం, జ్ఞాపిక, నిఘంటువు, ఫైల్ లు అందజేశారు.
కార్యక్రమంలో పాల్గొన్నవారు
మానవత ప్రాంతీయ చైర్మన్ పుప్పాల గోపి, అధ్యక్షులు కోనే సత్యనారాయణ, చైర్మన్ గుణ్ణం బులెబ్బాయ్, ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజు, శీతాల సత్యనారాయణ, బొమ్మిడి అప్పారావు, అడపా శ్రీనివాస్, గురివెల్లి రాజారావు, గంజి రవి, ఉనుముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.
నారాయణపురం హైస్కూల్లో విద్యార్థులకు జ్ఞాపకాలు అందిస్తున్న నిర్వాహకులు

# స్వర్గీయ యమ్.డి హబిబుల్లా ఖాన్ కి వై యస్ ఆర్ సి పి నాయకుల నివాళులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28**
అజాత శత్రువు, మంచి మనిషి, యమ్.డి.హబిబుల్లా ఖాన్ జ్ఞాపర్ధక దువా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వై యస్ ఆర్ సి పి నాయకుల నివాళులు అర్పించారు.
స్థానిక అజాద్ చౌక్ వద్ద జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ హబిబుల్లా ఖాన్ దువా కార్యక్రమంలో పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా,భరత్ మాట్లాడుతూ హబిబుల్లా ఖాన్ తో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆయన ఆకస్మిక మరణం నగర ప్రజలను కలచి వేసిందన్నారు. ఆయన మృతి పార్టీ కి తీరని లోటని, ఆయనను స్ఫూర్తి గా తీసుకుని ముస్లిం యువత నడుచుకోవాలని కోరారు.
జిల్లా పార్టీ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ , రాజశేఖర రెడ్డి తరం నుండి హబిబుల్లా పార్టీ కి నిబత్తతో సేవలు అందించారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే రౌతు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు, ముస్లిం నాయకులు, పెద్దలుఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సుమారు 500 మంది పేద వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు భరత్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ ఇబదుల్లా ఖురేషి, మాజీ ఏపీ ఎంపీ సి డైరెక్టర్ నిజాం, కోనసీమ జిల్లా ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, సిటీ ప్రెసిడెంట్ అరిఫుల్లా ఖాన్, నిడదవోలు మైనారిటీ ప్రెసిడెంట్ చాంద్ బాషా, సీనియర్ లీడర్ మదీనా భాష, అక్రమ్, రమీజ్, షబ్బీర్, పోలు విజయలక్ష్మి, ఇతర మైనారిటీ విభాగాల సభ్యులు, నగర పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరప గురుకుల హాస్టల్ నుండి 11 ఏళ్ల విద్యార్థి చరణ్ తేజ మిస్సింగ్!!



**కరప, పెన్ పవర్, నవంబర్ 28:** హృదయాన్ని కలచివేసే ఘటనలో, కాకినాడ జిల్లాలోని కరప గ్రామంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాల హాస్టల్ నుండి ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి పుల్లెడిగుర్తి చరణ్ తేజ (వయస్సు 11 సం?లు) అదృశ్యమయ్యాడు.
విశాఖపట్నం అర్బన్, పెదవాల్తేరుకు చెందిన వేంకట రమణ కుమారుడైన చరణ్ తేజ అదృశ్యం కావడంతో కరప ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం చెలరేగింది. పాఠశాల యాజమాన్యం, విద్యార్థి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.
చరణ్ తేజ తల్లి అతడిని గత గురువారం, నవంబర్ 27, 2025 వ తేదీ మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో హాస్టల్ వద్ద దింపి వెళ్లినట్లు సమాచారం. అయితే, అదే రోజు రాత్రి 7:00 గంటల నుండి బాలుడు హాస్టల్ ప్రాంగణంలో కనిపించకుండా పోయాడు.
అదృశ్యమయ్యే సమయానికి ఆ బాలుడు గుండు చేయించుకుని ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కరప పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేశారు. విద్యార్థి జాడ కోసం చుట్టుపక్కల ప్రాంతాలు, బస్ స్టాండ్‌లు, మరియు రైల్వే స్టేషన్‌లలో పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. చిన్నారి చరణ్ తేజ ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా చూసిన వారు వెంటనే తమకు సమాచారం అందించాలని కరప ఎస్సై తోట సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ?సమాచారం అందించాల్సిన ఫోన్ నెంబర్లు: ?కరప ఎస్సై నంబరు: 9440796557, ?పోలీస్ స్టేషన్ ల్యాండ్‌లైన్: 0884-2394833.

# సాంఘిక సంక్షేమ కాలేజీ బాయ్స్ హాస్టల్ అధికారుల పై చర్యలు కోరుతూ బి ఎస్ పి నిరసన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28:**సోషల్ వెల్ఫేర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ నెం:1 రాజమండ్రి హాస్టల్ వెల్ఫేర్ అధికారి, సహాయ సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారూల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆద్వర్యం లో శుక్రవారం స్తానిక సబ్ కలక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కాలేజీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు సరియైన భోజనం పెట్టమని అడిగినందుకు విద్యార్థులపై పోలీసుస్టేషన్ లో కేసులు పెట్టారని, పై అధికారులయినా న్యాయం చేస్తారని సహాయ సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారూలను ఆశ్రయిస్తే వారు కూడా బెదిరించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసారని ఆందోళన వ్యక్తం చేసారు. తక్షణమే సోషల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, బి ఎస్ పి రాజమండ్రి ఇంచార్జ్ ఇసుకపట్ల రాంబాబు (అడ్వకేట్ ), బి ఎస్ పిజిల్లా కన్వీనర్ నక్కా వెంకటరత్నరాజు తక్షణమే సోషల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మోర్త మోహన్ కృష్ణ, పార్టీ ప్రెసిడెంట్( అర్బన్ ),కొల్లాటి అబ్బులు రాజానగరం ప్రెసిడెంట్ కొండపల్లి సూరిబాబు, రూరల్ ఇంచార్జ్,కొత్తపల్లి శేఖర్, రూరల్ నాయకులు, ఎన్ కళ్యాణ్ , రూరల్ నాయకులు,కొంకి రమేష్ , అర్బన్ సెక్రటరీ, జి కేశవ, నాయకులు, కె .రామ్మోహన్, నాయకులు కె. వీర్రాజు , బీఎస్పీ నాయకులు,చిలకపాటి పాండు రాజు, నాయకులు,కొనాల లాజరు, ఆర్ పి ఐ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఎస్ ధర్మరాజు నాయకులు, సూరిబాబు, ఈ వెంకటరావు, కె వి భాస్కరరావు , సి ఎచ్ పాండు రాజు తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు

# కాజులూరు ప్రాంతంలో శనివారం విద్యుత్ నిలిపివేత

**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 29:**కాజులూరు 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం 29వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్టు ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఏపీ ఈపీడీసీఎల్ కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయభాస్కర్ తెలిపారు.కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) ఏర్పాటుచేయుట చర్యల్లో భాగంగా ఈ అంతరాయం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 11 కేవీ ఫీడర్ల పరిధిలోని కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం గ్రామాలకు పాటు కాజులూరు ఇండస్ట్రియల్ ఏరియాలోని ఆక్వా సర్వీసులకు విద్యుత్ పూర్తిగా నిలిపివేయబడనుంది.విద్యుత్ అంతరాయం సమయంలో వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి బలోపేతం నకు దృఢ నిర్ణయం





**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 28**:కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి శక్తివంతం చేయడం లక్ష్యంగా ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకున్నదని ఏఐసీసీ కార్యదర్శి పాలక్ వర్మ తెలిపారు. గుజరాత్‌లో జరిగిన సమావేశంలో పార్టీని దేశవ్యాప్తంగా పునర్వ్యవస్థీకరించే దిశగా 2025 సంవత్సరాన్ని సంస్థాగత నిర్మాణ సంవత్సరం”గా ప్రకటించినట్లు వెల్లడించారు. శుక్రవారం కోనసీమ జిల్లా రావులపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆమె ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు.

సంఘటన్ శ్రీజన్ అభయాన్ –భారీ కార్యక్రమం

పార్టీ బలోపేతం, కార్యకర్తల చైతన్యంతోపాటు ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పునరుద్ధరణకు “కాంగ్రెస్ సంఘటన్ శ్రీజన్ అభయాన్”ను ప్రారంభించామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలోనూ పార్టీ నిర్మాణం పటిష్టం అవుతుందన్నారు.

ప్రతి జిల్లాకు ఒక పరిశీలకుడు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు దేశంలోని ప్రతి జిల్లాకు ఒక పరిశీలకుడిని నియమించినట్లు వివరించారు. కోనసీమ జిల్లాకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అఖిలే శుక్లాను జిల్లా అబ్జర్వర్‌గా నియమించారని తెలిపారు.

ప్రతి అబ్జర్వర్ ఏడురోజుల పాటు తమ నియమిత జిల్లాలో పర్యటించి స్థానిక నాయకులతో సమావేశాలు నిర్వహించాలి

కార్యకర్తల అభిప్రాయాలు సేకరించాలి

పార్టీ బలోపేతానికి అవసరమైన సమాచారం సేకరించి ఏఐసీసీకి నివేదిక పంపాలి అని ఆమె వివరించారు.

జిల్లా అధ్యక్షుడిని అభిప్రాయాల ఆధారంగా ఎంపిక

నాయకుల సూచనలు, సిఫార్సులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించిన అనంతరం కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త అధ్యక్షుడిని త్వరలో నియమించనున్నట్లు పాలక్ వర్మ తెలిపారు. పదవులకు పూర్తిగా పారదర్శకత, నాయకుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ యొక్క విలువైన సంప్రదాయమని చెప్పారు.

50 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు

సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలను వివరించిన ఆమె –“పార్టీ లోపలే సమానత్వం నెలకొల్పడానికి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు 50% పదవులను కేటాయించడం తప్పనిసరి మార్గదర్శకంగా చేస్తున్నాం” అని ప్రకటించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఈ నిబంధన అమలులోకి వస్తుందని చెప్పారు.

అభ్యర్థుల నుంచి సూచించిన జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేయదలచిన వారు పార్టీ బలోపేతంపై సూచనలు ఇవ్వదలచిన నాయకులు, కార్యకర్తలు %–

%లిఖితపూర్వకంగా లేదా

మౌఖికంగా,

పరిశీలకులకు నేరుగా తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ సభ్యుడు జంగా గౌతమ్, కామన ప్రభాకర్ రావు, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాసు, మండల%–%గ్రామ స్థాయి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. రావులపాలెం ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి ఇది కీలక మలుపుగా పలువురు భావిస్తున్నారు.

# తాడేపల్లిగూడెం లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సమావేశం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 28.**తాడేపల్లిగూడెం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి మార్నిడి బాబ్జి గారి ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ జస్ బీర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామకంపై పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు గోప్యంగా స్వీకరించగా, ఇందులో పలువురు నాయకులు తమ సూచనలు వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మూడోసారి మార్నిడి బాబ్జి నామినేషన్ దాఖలు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఎయిడ్స్ అవగాహన పెంచడానికి ఐ ఇ సి యత్నాలు వేగవంతం

డా ఎన్ వసుంధర



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 28**

డిసెంబర్ 1 వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఏపీసక్స్, దిశా సంయుక్త ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడానికి ప్రత్యేక ఎయిడ్స్ అవగాహనా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటైన

సమాచారం – విద్య – కమ్యూనికేషన్ స్టాల్స్ ద్వారా ఎచ్ ఐ వి, ఎయిడ్స్ సంక్రమణ మార్గాలు, నివారణ చర్యలు, పరీక్షల ప్రాముఖ్యతపై ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా లేప్రసి అండ్ టిబి ఆఫీసర్ డా. ఎన్. వసుంధర మాట్లాడుతూ, “చేంజెస్, యుఈటీఎస్ తదితర స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఎయిడ్స్ పై అవగాహనా స్టాల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆరోగ్యంపై సావధానంగా ఉండటం, నిరంతర పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆదిలింగం మాట్లాడుతూ, ఎయిడ్స్ నివారణలో వ్యక్తిగత బాధ్యత అని , తగు జాగ్రత్తలు తీసుకోవడం, అపోహలను తొలగించుకోవడం అత్యవసరమన్నారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, సమాజంలో చైతన్యం కల్పించే దిశగా రంగోలి, చిత్రలేఖనం తదితర అంశాలపై పోటీలను నిర్వహిస్తున్నట్లు వసుంధర తెలిపారు. స్టాల్స్‌ను సందర్శించిన వారికి ఉచిత కౌన్సెలింగ్, స్వచ్ఛంద ఎచ్ ఐ వి పరీక్షలు, కండోమ్ వినియోగంపై డెమో, సురక్షిత జీవనశైలిపై మార్గదర్శకాలు అందించారు. ప్రదర్శన లో యువత కోసం ప్రశ్నోత్తరాలపై వివరణలు ఇచ్చారు. ఆరోగ్య శాఖ, ఏపీ సాక్స్, వాలంటీర్లు, ఏ ఎన్ ఎం లు, కౌన్సెలర్లు కలిసి ప్రజల్లో అవగాహన పెంపు కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్‌టి ఆఫీసర్ డా. కిరణ్, డా. సునీత, డా. వేణుగోపాల్, ఏఆర్‌టి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.ద

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రతిభావంతులైన విద్యార్థులు

సైన్స్ పోటీల్లో విజేతలకు అభినందనలు



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 28:**

జాతీయ స్థాయి సైన్స్ పోటీలు, ఢిల్లీ ఎక్స్‌పోజర్ విజిట్, సైన్స్ డ్రామా పోటీలు, రాష్ట్ర స్థాయి డిబేట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి తమ విజయానుభవాలు పంచుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఢిల్లీ ఎక్స్‌పోజర్ విజిట్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడితో కలిసి ఫ్లైట్లో ప్రయాణించిన నలుగురు విద్యార్థులు కే.వి. విరమణ, ఎం. నవీన్, మహమ్మద్ తమన్నా కాటూన్, ఎం. సాయిబాబులతో కలెక్టర్ మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. జాతీయ స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఆటో రోటేటరీ సోలార్ ప్యానెల్స్‌తో వ్యవసాయ యంత్రాలకు విద్యుత్ సరఫరా చేసే ఇన్నోవేటివ్ ప్రాజెక్టును రూపొందించిన బెండపూడి జెడ్పీ పాఠశాల విద్యార్థి కంచి బలరామ శివ భూపాల్, గైడ్ టీచర్ డి.నాగజ్యోతి తో కలిసి కలెక్టర్‌కు వివరాలు అందించారు.అలాగే వారదీ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి డిబేట్ పోటీలో మొదటి స్థానం పొంది రూ.36,000 నగదు బహుమతి అందుకున్న సాంబమూర్తి నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులు భవ్యశ్రీ, శ్రావణ సంధ్య, ప్రకృతి, గైడ్ టీచర్ పద్మావతిని కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలో నాలుగో స్థానం సాధించిన గొల్లప్రోలు జెడ్పీ పాఠశాల విద్యార్థులు సూర్యకిరణ్, రవితేజ,లోకేష్,విశ్వాస్, గణపతి, దుర్గగణేష్, వీరదుర్గ, పద్మరాజు, చిన్న, మహీధర్ మరియు ఉత్తమ బాల నటుడు అవార్డు పొందిన సూర్యకిరణ్‌ను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రమేష్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మెన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉపసంహరించుకోవాలి

A. P. నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ %ఊ% ఫెడరేషన్ వైస్ ఛైర్మెన్ డా. పరిశిక. అప్పన్నబాబు



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28:**

గత ఐదు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లె ప్రాంతాలలో పాడి అధారిత ప్రజలకు అందుబాటులో ఉంటూ మూగ జీవాల సేవకులు గా ఉన్న పారా వెటర్నరీ సిబ్బంది వెటర్నరీ అనే పదం ఉపయోగించకూడదన్న ఏపీ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డా. లక్ష్మయ్య వాఖ్యలు ఉప సంహారించుకోవాలని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ %ఊ% ఫెడరేషన్ వైస్ చైర్మన్ డా. పరిశిక. అప్పన్నబాబు కోరారు. గత ఐదు దశాబ్దాలు గా ఇటు రైతులకు, అటు పై స్థాయి అధికారులకు అందుబాటులో ఉంటూ రాష్ట్రము లో పశుసంవర్ధక శాఖ ఖ్యాతి లో పారా వెటర్నరీ సిబ్బంది పాత్ర ఎంతందో ఆఫీస్ సభార్డినేట్ నుండి సంచాలకుల వారి వరకూ తెలిసినదేనని, 2019 లో పంచాయత్ రాజ్ శాఖ ద్వారా పశుసంవర్ధక శాఖ సహాయకులు నియామకం ముందు నుండి అంటే ఐదు దశాబ్దాలుగా పశు సంపద రోగాల బారిన పడకుండా సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం, వ్యాధి వచ్చిన పశువులకు ప్రాధమిక చికిత్స, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం లో పారా సిబ్బంది పాత్రను గుర్తించంకుండా ఎంతో కష్టపడి సాధించుకున్న పారా వెటర్నరీ కౌన్సిల్ లో లోపాలున్నాయి అసలు ఐదు సంవత్సరాల పశువైద్య విద్య నభ్యసించకుండా వెటర్నరీ అనే పదం వాడకూడదన్న డా. లక్ష్మయ్య వ్యాఖ్యలను ఖండించారు. ఆరోగ్యశాఖ లో ఉండే డాక్టర్ క్రింద పని చేసే ఉద్యోగులను పారా మెడికల్ సిబ్బంది అని అంటారు లేదా వారిని మెడికల్ %ఊ% హెల్త్ డిపార్ట్మెంట్ అని అంటారు మరి వారు తమ క్రింది స్థాయి ఉద్యోగులను మెడికల్ అనే పదం ఉండకూడని ఎప్పుడు అనలేదే? వారి శాఖలో ఎం పి హెచ్ ఎ గా పదవ తరగతి విద్యార్హత తో విధులలో చేరిన వ్యక్తి పదోన్నతుల ద్వారా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా గెజిటెడ్ స్థాయి ఉద్యోగి గా పదవీ విరమణ చేస్తున్నారని, వారికి వారి శాఖ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పై స్థాయి సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తూ ఒక కుటుంబ సభ్యులు మాదిరిగా ముందుకు సాగుతారని అలాంటిది మన శాఖ లో ఈ విధంగా పై స్థాయి అధికారులు క్రింది స్థాయి సిబ్బంది పై ఆధిపత్యం కోసం పశుసంవర్ధ శాఖ ప్రగతిని నీరుగారిస్తున్నారని ఇది రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మెన్ తెలుసుకోవాలని హితవు పలికారు. కాగా 1984 వెటర్నరీ కౌన్సిల్ ప్రారంభమైతే 1952 నుండే పశుసంవర్ధక శాఖ లో ఉండే ఆఫీస్ సభార్డినేట్ క్యాడర్ తప్పా మిగతా ఉద్యోగులందరినీ అకౌంటెంట్ జనరల్ ఆఫ్ ఇండియా (ఖజానాశాఖ ) వారు కామన్ వెటర్నరీ డిపార్ట్మెంట్ గా గుర్తించడం జరిగిందని ,ఇకపోతే పారా వెటర్నరీ కౌన్సిల్ సిబ్బంది యొక్క ఉద్యోగ చట్ట బద్దత, విధుల నిర్వహణ, కోసమేగానీ పై స్థాయి అధికారులతో సమాన స్థాయి మరియు హెూదా కోరుకోవడం లేదని దీని వల్ల ఐ వి సి సభ్యులు లైన మీకు ఏవిదంగా ప్రతిష్టకు భంగం కల్గుతుందో తెలియజేయాలనీ ఆయన అన్నారు. మెడికల్ %ఊ% హెల్త్ లో ఏఎన్ఎంలు జిఎన్ఎమ్ లు శిక్షణ అనంతరం నర్సింగ్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం పద్ధతి వలే మేము కూడా ఫార వెటర్నరీ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో తప్పేంటని అయన అన్నారు దేశంలో నే పార వెటర్నరీ కౌన్సిల్ సాధించిన రెండవ రాష్ట్రము గా ఎన్ని అవాంతరాలు ఎదురైన రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభ మయ్యే వరకూ విశ్రమించేది లేదేని అయన అన్నారు.

# యువత క్రీడల పై దృష్టి సారించాలి. ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 28.** గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడాలపై ఆసక్తి కనబరచాలని శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పిలుపునిచ్చారు. టిడిపి గోపాలపురం పట్టణ అధ్యక్షులు భూ రెడ్డి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రి దుకాణాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని సదుద్దేశంతో కేవలం పట్టణాలకే పరిమితమైన క్రీడా సామాగ్రిని గోపాలపురంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 28:** దివంగత నేత జ్యోతిరావు పూలే వర్ధంతి పరిష్కరించుకొని.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా చైర్మన్ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ సిటీ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల చైర్మన్, లీలా ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని లీలా ప్రశాంతి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఖండంవల్లిలక్ష్మి తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, లీల ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చాట్ చెప్పాలని సంకల్పంతో ఆమె కాకినాడ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్ద పీట వేసి,ఇన్ని అభివృద్ధి పరుస్తుంటే ఆ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అధికారంలో లేనప్పుడు ఏవిధంగా కష్టపడ్డామో, కూటమి అధికారంలోకివచ్చి ఇన్ని సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నప్పుడు మరింత ఉత్తేజంతో మహిళలను చైతన్య పరచాలని కోరారన్నారు. పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ఏ విధంగా అందరూ కలిసికట్టుగా పని చేశారో అదేవిధంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం జనసేన బిజెపి అనే వైశాల్యాలు వైశమ్యాలులేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి...



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 28:** స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో రాష్ట్ర ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు పిసిసి డెలిగేట్ దంగేటి.సత్తిబాబు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలిత ఆయన చిత్రపటానికి దంగేటి.సత్తిబాబు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఘన నివాళులర్పించారు. దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. అట్టడుగు వర్గాలకు ఎనలేని సేవలందించి సామాజికవేత్త, మహిళ అభివృద్ధికి మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు సి.హెచ్ వెంకటేశ్వరరావు, ఏ. గంగా భవాని, ఎస్. రత్నం, కే. చిన్నారావు, జి.చిలకలమ్మ, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం..

**నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 28:**ప్రజలకుసంబంధించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అనేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ ద్యేయమని తెలియజేశారు. గత ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పక్కన పడేసిందో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. అందరూ సంతోషంగా ఉండాలన్నదే పార్టీ అభిమతమన్నారు. ప్రజల సమస్యలను పరిశీలించే విధంగా పార్టీ ఆదేశాల ప్రకారం అందరికీ న్యాయం చేయడమే జరుగుతుందన్నారు. తమ దృష్టికి పరిష్కారం కోరుతూ వచ్చిన వారందరికీ న్యాయం చేసే విధంగా శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలున్న ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో, వైద్యాధికారి ఏవికే చైతన్య, వ్యవసాయ శాఖ ఏడిఏ శశి బిందు, ఏవోగౌరీదేవి, గ్రామ సర్పంచ్ కొంచెం అన్నపూర్ణ, సొసైటీ అధ్యక్షుడు మద్దిపాటి సుజీరాజు, నీరుకొండ శివ, టిడిపి సీనియర్ నాయకుడుగద్దె వెంకటకృష్ణ చౌదరి, గద్దె శీను, సింగవరం సర్పంచ్ సంగన చిన పోశయ్య, సీతానగరం సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, తదితర కూటమి నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.

## జొన్నాడలో రైతన్న మీకోసం పై అవగాహన



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 28:**మండలంలోని జొన్నాడలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రేలంగి సత్యనారాయణ, యాళ్ల చంద్రశేఖర్, సీఈవో ముత్యం రత్తయ్య, ఏఎంసీ సూపర్వైజర్ ఎన్ విఆర్ లక్ష్మీ,టిడిపి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పొరుగువారు- ఆదర్శ సమాజం' బ్రోచర్ విడుదల



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 28:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని బిలాల్ మసీద్ ఆవరణలో జమాత్ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఆదర్శ పొరుగువారు-ఆదర్శ సమాజం' కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను మసీద్ ఇమామ్ షేక్ వలి శుక్రవారం విడుదల చేశారు. సమాజంలో పరస్పర సహకారం, స్నేహభావం, పొరుగు వారిపై మమకారం పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆదాము, గౌస్, తాసు, షరీఫ్, బాబ్జి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం ఎన్టీఆర్ - ఎమ్మెల్యే వెంకట్రాజు







**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 28.** తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతమైన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కొనియాడారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారికి రాజకీయ చైతన్య కలిగించింది ఎన్టీఆర్ అన్నారు. ఆయన హయాంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దాపురం గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయలతో నిర్మించిన బీసీ సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 20 లక్షల రూపాయలు ఎంపీ నిధులతో గ్రామస్తులు సేకరించిన 10 లక్షల రూపాయల తో ఈ భవనం నిర్మాణం గావించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందుతున్నది అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వల్ల ప్రధాన ధ్యేయం అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటిసి సభ్యురాలు కే లలిత, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, పెద్దాపురం గ్రామ ప్రముఖులు కొర్లపాటి అన్నవరం, పిన్నమనేని దత్తుడు, గన్నిన మురళి, తానింకి బాబి, సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, యంత్రప్రగడ మంగారావు, నందమూరి సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడపా ని దారి ఎటు..




- అఖిలపక్ష అధ్యక్షుడిగా మిగిలిపోతావా..?
- ఎంపీపీ జడ్పిటిసి కి పోటీ చేసే బలం సరిపోతుందా..?

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 28:** ఆవ భూముల పోరాటాల యోధుడు అడపా శ్రీనివాస్ కు కూటమి ప్రభుత్వంలో పదవి లభిస్తుందా లేక అఖిలపక్షంతో చేతులు కలిపి పోరాటం ఉధృతం చేస్తాడా వేసి చూడాల్సి ఉంది. ప్రస్తుతం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్న అడపా శ్రీనివాస్ కు కూటమి పార్టీ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. ఆవ భూముల పోరాట యోధుడిగా ( బూరుగుపూడి డాక్టర్ గా మంచి పేరు ఉంది) ఇటీవలే ఆయన బూరుగుపూడి గ్రామం నుండి సర్పంచిగా పోటీ చేయనని జనసేన పార్టీ తరఫున ఎవరైనా పోటీ చేస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తానని సన్నిహిత మిత్రులకు తెలియజేశారు. ఇదిలా ఉండగా గతంలో అఖిలపక్షం అధ్యక్షుడుగా ఉన్న అడపా శ్రీనివాస్ అఖిలపక్ష సభ్యులు తరచూ ఫోన్ చేసి మీటింగ్ ఏర్పాటు చేయండి మళ్లీ మీరే అధ్యక్షుడిగా ఉండి కొనసాగాలని చెప్పడం జరిగింది. ఇటు జనసేన పార్టీలో ఉంటూ ఎటువంటి ప్రోటోకాల్ పదవిలేని అడపా శ్రీనివాస్ ఆయన ఎటు వెళ్ళాలో ఆలోచనలో పడ్డారు.ఆయన రానున్న లోకల్ ఎలక్షన్లో ఎంపీపీ, జడ్పిటిసి కి పోటీ చేసే ఆలోచన ఉన్నట్లు సన్నిహిత మిత్రులు తెలియజేశారు. ఆయన గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద ఎన్నో పోరాటాలు చేసి ఎదిరించి కేసులు పెట్టించుకున్న అడపాకు అసలు పదవి దక్కుతుందా లేదా అనేది వేచి చూడాల్సిన ఉంది.

# మాజీ మంత్రి తోట పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 28:** మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట నరసింహం శుక్రవారం పలువురిని పరామర్శించారు. నీలాద్రి పేట గ్రామానికి చెందిన నక్క సత్యనారాయణ గుండెకు శస్త్ర చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ను తోట నరసింహం పలకరించారు. ఆరోగ్య జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బొడ్డు వెంకట రాజును పలకరించారు. ఆయన వెంట కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామకుర్తి రామచంద్ర మూర్తి, జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, గోకవరం చౌదరి, నీలాద్రిరావుపేట గ్రామ సర్పంచ్ మలంపాక సురేష్ బాబు, కాకి శ్రీను, గడ్డం సురేంద్ర, మట్ట శ్రీను, చిట్టిమని వీరమురళి, నక్క వీరన్న, నక్క వెంకటేశ్వరరావు, పాలచర్ల నరేంద్ర, నీలాద్రిరావుపేట గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 28:** గత మూడు సంవత్సరాల నుంచి పరారీలో ఉన్న ముద్దాయిని జగ్గంపేట పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో తోకల వెంకటేశులు నేషం లక్ష్మితో సహజీవనం చేసేవాడు. అయితే ఆమె చికెన్ కూర వండలేదని కర్రతో తలపై కొట్టి చంపేశాడు. దీనిపై అప్పట్లో జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి ముద్దయిని అరెస్టు చేశారు. అయితే ముద్దాయి గత మూడు సంవత్సరాల నుంచి కోర్టుకు హాజరు కాకుండా పరారయ్యాడు. పరారీలో ఉన్న ముద్దాయిని పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

# జనం కోసం జమాల్ ఖాన్

**ఆదివాసీ గ్రామ రహదారి మరమ్మత్తులు చేసిన జనం మనిషి జమాల్ ఖాన్**






**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 28:**ఆదివాసీ గ్రామస్తుల కష్టాలు తెలుసుకున్న వెంటనే స్పందించడం ద్వారా జనం కోసం జమాల్ ఖాన్ మరోసారి తన సేవా స్పృహను చాటుకున్నాడు. కుయుగూరు నుంచి బంధం గుంపు వరకు భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న రహదారిని మరమ్మతు చేయాలని గ్రామస్తులు చేసిన వేడికను అనుకూలంగా స్వీకరించిన జెకెసి ట్రస్ట్ ఛైర్మన్, తెలుగుదేశం మండల అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ స్వయంగా అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులు నడవలేని స్థితికి చేరిన రహదారిని తిరిగి ఉపయోగంలోకి తేవడానికి జమాల్ ఖాన్ తన సొంత వ్యయంతో మరమ్మత్తు పనులను వేగంగా ప్రారంభించారు. ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలించి, జెసిబి సాయంతో ప్రమాదకర గోతులను నింపించారు. రహదారికి అడ్డుగా ఉన్న చెట్లను తన చైన్ మిషన్ సహాయంతో తొలగించారు. మొత్తం ప్రక్రియను ఆయన స్వయంగా స్థలంలోనే నిలబడి పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఆదివాసీ గ్రామానికి తక్షణమే రహదారి సౌకర్యం కల్పించినందుకు కుయుగూరు బంధం గుంపు ప్రజలు జమాల్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, ఎస్కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత




ఎంపిడివో ఏ రాజు.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 28:**పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా యానిమేటర్లకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు పరిశుభ్రత పచ్చదనంతో ఉండేందుకు డ్వాక్రా యానిమేటర్లు సహకరించాలన్నారు. గృహినిలుగా ఉన్న డ్వాక్రా మహిళలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.గృహాల నుండి వెలువడే వ్యర్థాలను మురుగునీరును రోడ్లపై వేయకుండా ఉండాలని, దానివల్ల గ్రామంలో అపరిశుభ్రత ఏర్పడి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను, తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. గ్రామాలు పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలంటే ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎం సత్తిబాబు, ఏవో ఏంవి మెహర్ ప్రకాష్, మండల పరిషత్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లక్కొండ, గార్లపాడు లో కోటి సంతకాల సేకరణ

**వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు**



**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 28:**వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం మండలంలోని లక్కొండ పెద్ద గార్లపాడు నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైసీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలి - టిడిపి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 28:**
పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం రామచంద్రపురం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే సిద్ధత అవసరమని సూచించారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని కలుపుకొని ఐకమత్యంతో పనిచేస్తూ పార్టీ బలం పెంచాలన్నారు. కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉన్నా మండల అధ్యక్షులు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారం కానప్పుడు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంచుకుని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల ప్రకారం మండల, బూత్, క్లస్టర్, డిసిలు అన్ని విభాగాల నాయకులు పనిచేయాలని సత్యం సూచించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు, పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మహిళా నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ అధికారి, డిసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతలుసహాయ సహకారంఅందించి,ఆదుకోవాలి





**వి.ఆర్.పురం పెన్.పవర్. నవంబర్.28:** మండలంలోని కొల్లూరుగ్రామానికి చెందిన పల్లాల గీత(కొండరెడ్డి) వయస్సు22సంవత్సరాలు ఆమెకుగుండె నొప్పిరావడం తోవారిబంధువులు హుటాహుటీన రాజమంd డి(డెల్టా)వైద్యశాలకు తీసుకొనిపోవడం జరిగింది.రాజమండ్రి(డెల్టా) వైద్యశాలడాక్టర్లు పల్లాలగీతకు వైద్యపరీక్షలు నిర్వహించిన,తర్వాత ఆమెవైద్యఖర్చులకు సుమారు15.లక్షలు వరకు ఖర్చుఅవుతుందని, తెలిపారు.ఆకొండరెడ్డికుటుంబంచాలానిరుపేద కుటుంబము.ప్రస్తుతం వారిదగ్గర వైద్యఖర్చుల కొరకునగదులేకపోవడంతోతల్లిదండ్రలుదిక్కుతోచని, పరిస్థితిలోపడ్డారు.వైద్యఖర్చులకుదాతలుసహాయ సహకారంఅందించాలని,పల్లాలగీతతల్లిదండ్రలువేడుకుంటున్నారు.వేట్లముత ్యాలరెడ్డి,వారిఫోన్,పేనెంబర్, కుతోసిన సహాయంచేసి ఒకనిండుప్రాణాన్ని కాపాడాలని,కోరుతున్నారు.9948679019

# బేటీ బచావో బేటీ పడావో - బాల్ వివాహ్ ముక్త్ భారత్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 28:** బేటీ బచావో బేటీ పడావో , బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాలలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల రక్షణ అధికారి జి. క్రాంతిలాల్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకుని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత భద్రతపై అవగాహన ఉండాలని, మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను బాలికలు గుర్తుంచుకోవాలని సూచించారు. శరీర రహస్య భాగాలను తాకరాదని, ఎవరైనా ప్రయత్నిస్తే ధైర్యంగా "డోంట్ టచ్" అని చెప్పాలని వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం (2006) పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, అబ్బాయి 21 , అమ్మాయి 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిగితే నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహానికి సహకరించే వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ విధిస్తారని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసినా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 లేదా 112 కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.
జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సి. హెచ్. అభిషాలోమ్ విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, జాగ్రత్తలు గురించి వివరించారు. ఒంటరిగా ఎక్కడికీ వెళ్లరాదని, మద్యం సేవించిన వ్యక్తుల నుండి దూరంగా ఉండాలని, వస్త్ర ధారణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.
స్థానిక సిడిపిఓ యు. పద్మ విద్యార్థులు భద్రతా జాగ్రత్తలను పాటిస్తూ చదువులో ముందుకు సాగాలని, జీవితంలో ఉన్నత స్థానాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ వి. శిరీష, వన్ స్టాప్ సెంటర్ పారా మెడికల్ ఐ. సరస్వతి, హాస్టల్ వార్డెన్ వి. సత్యవాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమాజం బలోపేతానికి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నగరంలో హిందూ సమ్మేళనం

**–ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోనేటి సత్యనారాయణ**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,28**
రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా హిందూ సమాజాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నగరంలో హిందూ సమ్మేళనం పేరుతో పలు కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోనేటి సత్య నారాయణ, నగర అధ్యక్షులు గన్ని భాస్కర రావు తెలిపారు. డిసెంబర్ నెల నుండి జనవరి నెలాఖరు వరకు నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ఆర్యాపురంలోగల సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గన్ని భాస్కర రావు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని బలోపేతం చేసే దిశగా, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా హిందూ సమ్మేళన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. హిందుత్వంలో శాంతి, విధ్వంసం రెండు కూడా ఉన్నాయన్నారు. కోనేటి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నగర ప్ర భాగస్వామ్యంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో 25మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి 50 ప్రదేశాల్లో హిందూ సమ్మేళనం నిర్వహిస్తామని, నగర ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి



**అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28:**
ప్రజలు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల కు దూరంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఈ మత్తు పదార్థాల వలన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి అన్నారు . శుక్రవారం రాత్రి గంగవరం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్ద అడ్డ పల్లిలో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించి ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం గంజాయి పండించడం, రవాణా చేయడం లేదా కలిగి ఉండడం వంటి చర్యలకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి రవాణా, పెంపకం లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉనట్లయితే 1972 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే తెలియజేయాలని సూచించారు, అప్పుడు పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారని తెలిపారు.నకిలీ లోన్ యాప్స్, ఓటీపీ వల, మోసపూరిత లింకులు, ఏఐ ఆధారిత సైబర్ మోసాలు గురించి ప్రజలకు వివరించారు. మహిళలు అపరిచితులతో ఆన్‌లైన్ చాటింగ్ లేదా వీడియో కాల్స్ ద్వారా మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు వచ్చినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని.
ఆన్‌లైన్ నేరాల వల్ల సమస్యలు ఎదురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని అన్నారు.
రోడ్డు ప్రమాదాలు నివారించడానికి, మద్యం సేవించి వాహనం నడపరాదు అని . హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని వాహన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి అని ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ వాహనాలు నడపాలి అని గ్రామస్తులకు వివరించారు. జాబ్ ఫ్రాడ్స్, నకిలీ ఉద్యోగ వాగ్దానాల మోసాలు, సైబర్ నేరాల విషయంలో యువతీ యువకులు అప్రమత్తంగా ఉండాలిని సూచించారు. ఎవరికి ఎటువంటి ఓటిపిలు తెలియజేయరాదు అని స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేశ్వర్లు గంగవరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జగదల్‌పూర్‌లో హార్డ్‌కోర్ మావోయిస్టు చైతు అలియాస్ శ్యామ్‌తో పాటు 10 మంది లొంగుబాటు



**చింతూరు పెన్ పవర్ నవంబర్ 28:**ఛత్తీస్‌గఢ్ బస్టర్ జిల్లాలోని జగదల్‌పూర్‌లో హార్డ్‌కోర్ మావోయిస్టు చైతు అలియాస్ శ్యామ్ పోలీసుల ముట్టడిలో లొంగిపోయాడు. దర్భా డివిజన్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తూ పలు దాడులకు నేరుగా పాల్పడిన శ్యామ్‌తో పాటు మరో 10 మంది మావోయిస్టులు కూడా స్వచ్ఛందంగా లొంగిపోయారు. 2013లో జరిగిన జిరామ్ వ్యాలీ దాడిలో 30 మంది కాంగ్రెస్ నాయకులు మృతి చెందిన ఘటనలో ప్రధాన నిందితుడిగా చైతు అలియాస్ శ్యామ్ గుర్తింపు పొందాడు. దీర్ఘకాలంగా మావో కార్యకలాపాల్లో నిమగ్నమైన ఈ గుంపు, తాజాగా ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకాలను పరిశీలించిన తరువాత లొంగుబాటుకు సిద్ధమైనట్లు సమాచారం. బస్టర్ ఐజీ పి సుందర్‌రాజ్, ఎస్పీ శలభ్ కుమార్ సిన్హా సమక్షంలో వీరి లొంగుబాటు ప్రక్రియ పూర్తయినట్లు అధికార వర్గాలు ధృవీకరించాయి. దీంతో ప్రాంతంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుతుందని పోలీసులు భావిస్తున్నారు.

## చిరుధాన్యాల వాడకం వల్ల మానవుని మనుగడకు ఎంతో మేలు



**గోమంగి మండల సాధన సమితి బృందం .**

**పాడేరు , పెన్ పవర్,నవంబర్ 28:**
ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తమ చేతుల్లో లేదనడానికి ఎటువంటి సందేహమే లేదు. వ్యవసాయ ఉత్పత్తులు మొత్తం ఎరువుల కోరల్లో చిక్కుకుపోయింది. దాంతో ప్రజా ప్రయోజనానికి ఎంతో నష్టం వాటిల్లే క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కూడా చిరుధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని బారి ఎత్తున ప్రచారం కూడా ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ టి డి ఏ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సాధికారత సంస్థ ద్వారా ప్రతి శుక్రవారం
ఐ టి డి ఏ లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల్లో నుండి వస్తున్న కల్పిదారులకు ప్రచారం చేయడంతో పాటు కొనుగోలు వాటి వాడకం వల్ల మానవుని మనుగడకు ప్రయోజనాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేసే క్రమంలో పెదబయలు మండలానికి చెందినా గోమంగి మండల సాధన సమితి బృందం బొంజు బాబు జెడ్పీటీసీ వారి టీమ్ కూడా రాధాకృష్ణ, కొమ్ము అనంత పద్మనాభం, వై కుమార్, రవి వర్మ, రమేష్ బాబు, యువరాజ్, లు స్వయాన మిలిట్స్ తో తయారు చేసిన రాగి అంబలి కొని తాగుతూ ప్రచారం చేశారు. దాంతో స్పందనకు వచ్చిన పలువురు వారి ప్రచారానికి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి బృందం వారు మీడియాతో మాట్లాడుతూ.. మన పూర్వీకులు చిరుధాన్యాలు పండించి వాటినీ వద్దం వల్ల ఆరోగ్యంగా ఉంటూ ఎక్కడ పని చేసేవారని, అదికంగా ప్రోటీన్స్ మానవుని మనుగడకు ప్రయోజనాలను అందించే విధంగా ఉండేదని అన్నారు. కాగా ఇప్పుడున్న జనరేషన్లో ఇదేమీ ఎక్కడం లేదని రకరకాల తినుబండారాలు తింటూ కావాలనే అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటూ ఆసుపత్రి పాల్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికార్లు చిరుధాన్యాల వ్యవసాయ రంగం అభివృద్ధి కి ఎంతో కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సాధికారత సంస్థ ప్రతినిధి చిట్టపులి. జగదాంబ పాల్గొన్నారు.

# థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణా కార్యక్రమం.








**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 28:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి సిహెచ్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై మండలంలోని 12 గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. అలాగే ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ఉన్నప్పటికీ మరింత శుభ్రంగా ఉండేలా నేర్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు నీటి కాలుష్యం, వాయు కాలుష్యం జరగకుండా ఎలా నిరోధించాలి, ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనేది వివరించాలని అన్నారు. వీటితోపాటు ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం తోపాటు సామాజిక వనాలను పెంచేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకుథీమ్5 క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పల్లెల్లో ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా, గ్రామాల్లో చెట్లు పెంపకం, వీధుల్లో మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఎమ్.వి.ఆర్.ఆర్ వర్మ,ఏ.పి.ఎమ్ బి.శ్రీనివాస్,ట్రైనర్ ఆర్. వీరబాబు, వివో ఏ లు, ఎస్ హెచ్ జి మెంబెర్స్, సి ఆర్ పి లు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పల్లాల వెంకటరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి కావలసిన పనిముట్లు ప్రతి ఒక రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వికాస్, సూపర్ సిక్స్ ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సక్రమంగా స్వదినియోగం చేసుకోవలని కోరారు. ప్రతి కుటుంబాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు మాజీ జెడ్పిటి.వేంకటరెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల కూటమి నాయకులు ఆబ్బాయిరెడ్డి,బొగ్గుల. సత్తిబాబు, పి.వీరకాటంస్వామి , పి.పందుదోర, పి.బుల్లియ్యమ్మ,ఎస్.పాపారావు,బి.జె. పినాయకులు,తదితర కార్యకర్తలు, నాయకులు, రెవెన్యూ అధికారులు, అగ్రికల్చరు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కె. గంగవరంలో క్లీన్ అండ్ గ్రీన్ థీమ్-5 పై శిక్షణ కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 28:** కె గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు క్లీన్ అండ్ గ్రీన్ థీమ్ – 5 పై విఓఏలకు మరియు ఎస్హెచ్‌జి సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, హరిత వాతావరణం సృష్టించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ కార్యక్రమంలో వివరణాత్మకంగా సూచనలు అందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో,మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి, ఏపీఎం, టిఓటీలు పాల్గొని కీలక మార్గదర్శకాలు అందించారు. శుభ్రతపైన గ్రామస్థాయిలో అవగాహన పెంపుతో పాటు హరిత పథకాల అమలుకు సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు సూచించారు.క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని గ్రామాల్లో మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# క్వారీల వలన నష్టపోతున్నామని ఫిర్యాదు చేసిన బాధితులపై మైనింగ్ మాఫియా అధికారులు ప్లాన్ ప్రకారం దాడి చేయించారు

- బాధితులు ఆదివాసి నాయకుల పై వేసిన అక్రమ కేసులు తొలగించాలి



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 28:**గత ఎనిమిది నెలల నుండి రంపచోడవరం మండలంలోని నరసాపురంలో గ్రామం లో గల నల్లరాయి క్వారీల వలన నష్టపోతున్న ఆదివాసీలు న్యాయం చేయాలని, బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నందుకు మైనింగ్ మాఫియా మరియు స్థానిక మైనింగ్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ కలిసి కొంతమంది ఆదివాసీలను రెచ్చగొట్టి అన్యాయం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేసినందుకు కక్ష కట్టి దాడి చేయించారని, కావున మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్ పై ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ శుక్రవారం నాడు కలెక్టర్ గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల .నాగేశ్వరరావు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లరాయి క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయాలని, క్వారీ వలన ప్రజల ఆస్తి నష్టం పర్యావరణ కాలుష్యం జరుగుతుందని కావున తక్షణమే క్వారీ నీ మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని అడిగినందుకు ప్రజల్ని రెచ్చగొట్టి దాడి చేసిన పాడేరు మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్, మరియు క్వారీ నిర్వనా దారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. నష్టపోతున్న బాధితులు, దాడికి గురైనటువంటి బాధితులపై ఉద్దేశపూర్వకంగానే మైనింగ్ మాఫియా స్థానిక అధికారులు తప్పుడు కేసులు పెట్టించారని ఆ కేసులను తొలగించాలనీ లేని యడల దసలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. బాధితులను కొట్టించడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తప్పుడు కేసులు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ నాయకులు సోమేల.చంద్రబాబు సోమేల. బాలరాజు.
కిల్లో రాజారావు దూసరి చిన్నారావు కిల్లో. బాబురావు. కిల్లో .చిన్నారి ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు టిష్యూ కల్చర్ పై దృష్టి సారించాలి.





**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 28:** రైతులు టిష్యూ కల్చర్ అరటి తోటల పెంపకం పై దృష్టి సారించాలని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కొవ్వూరు డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రం సహాయ సంచాలకులు డి వెంకటస్వామి రైతులకు సూచించారు. అఖిలభారత పండ్లతోటల సమన్వయ పథకం ,ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద మండలంలోని రాజంపాలెం గ్రామంలో టిష్యూ కల్చరు అరటిపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి చేసుకోవాలన్నారు. రైతుల కోసం ఐ టి డిఏ అనేక పథకాలను ప్రవేశపెడుతుందని రైతులు సద్వినియోగం చేసుకుని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.. ఈ సందర్భంగా టిష్యూ కల్చర్ గురించి రైతులకు వివరించారు. ఈ నేపథ్యంలోనే రాజంపాలెం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎంపిక చేయబడిన రైతులకు ఎకరానికి, 1250 టిష్యూ కల్చర్ అరటి మొక్కలను, జీవ రసాయనాల ను ఆర్క్ బనానా, ప్రత్యేక ట్రేలను పంపిణీ చేశారు. రెండు సంవత్సరాలుగా అరటి సాగు చేసి లాభాలు సాధించిన బాబ్జి, నాగరాజు తమ అనుభవాలను వివరించారు. వీరిని జ్ఞాపి కలతో అభినందించారు. ఐ టి డి ఏ హార్టికల్చర్ ఆఫీసర్ దేవదానం మాట్లాడుతూ గిరిజన రైతుల అభివృద్ధి కోసం ఐటీడీఏ చేపడుతున్న పలు పథకాల గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం( తెగుళ్ల ) విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏ స్నేహలతరాణి సీనియర్ శాస్త్రవేత్త, డాక్టర్ వి. శివకుమార్, ఉద్యాన విభాగం ఏ ఈ ఓ మల్లు దొర, స్వర్ణలత ఎంపీఈవో, ఐ టి డి ఏ వి హెచ్ ఎ, వి ఏ ఏ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ప్రగతికి పూలే సేవలు చిరస్మరణీయం

గొల్లపాలెంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 28:**గొల్లపాలెం గ్రామంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని పూలే , సావిత్రి భాయి విగ్రహానికి పలువురు నేతలు, విరామ ఉద్యోగులు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సలపాక నీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి మాట్లాడుతూ పూలే బడుగు, బలహీన, అణగారిన వర్గాల సామాజిక వెలుగుదీపమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ఎదుగుదలకు తన జీవితాన్ని అంకితం చేసిన పూలే, వారికి విద్యా వెలుగుని అందించడంలో కీలక పాత్ర పోషించారని రామారెడ్డి గుర్తుచేశారు. నేటి యువత పూలే అడుగుజాడల్లో నడిచి, సమాజ మార్పునకు దోహదపడాలని సూచించారు.కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీరాములు, నున్న కాశి, ఈశ్వర్ రెడ్డి, కోకా హరి, కడలి రాంపండు, అంగర శ్రీను, పి. అప్పారావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం..

రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 28:** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం సుగమం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రుడా (రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కారణంగానే నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలు తలెత్తాయని ఆయన విమర్శించారు. అందుకే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని నియోజకవర్గాలలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ లక్ష్యం ప్రజా సమస్యల సత్వర పరిష్కారమేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్తాక్ అలీ ట్రోఫీలో మరో చెన్నై ప్లేయర్ సెంచరీ..

# ఒంటి చేత్తో ముంబైని గెలిపించాడు





**హైదరాబాద్ పెన్ పవర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్స్ సత్తా చాటుతున్నారు. ఇటీవలే ఉర్విల్ పటేల్ 31 బంతుల్లోనే సెంచరీ చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో యువ ఆటగాడు 18 ఏళ్ళ ఆయుష్ మాత్రే శతకం బాది అదరహో అనిపించాడు. శుక్రవారం (నవంబర్ 28) లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో విదర్భతో జరిగిన మ్యాచ్ లో 53 బంతుల్లో అజేయంగా 110 పరుగులు చేసి ముంబై జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. మాత్రే ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు, 8 సిక్సర్లు ఉండడం విశేషం. ముంబై జట్టులో స్టార్ ప్లేయర్స్ ఉన్నా ఈ యంగ్ టాలెంటెడ్ మాత్రం తన బ్యాటింగ్ తో ప్రధాన ఆకర్షణగా మారాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఆయుష్ మాత్రే చేరాడు. సీజన్ మధ్యలో కెప్టెన్ ఋతురాజ్ గైక్వాడ్ గాయపడడంతో మాత్రేను చెన్నై తీసుకుంది. తొలి సీజన లో ఈ ముంబై బ్యాటర్ అద్భుతంగా రాణించాడు. ఓపెనర్ గా ఆడిన ఈ చిచ్చర పిడుగు 7 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 190 స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేయడం విశేషం. 2026 ఐపీఎల్ సీజన్ లో మాత్రేను చెన్నై రిటైన్ చేసుకుంది. చెన్నై మాత్రను భవిష్యత్ సూపర్ స్టార్ గా భావిస్తోంది. ఆసియా కప్ అండర్-19లో ఇండియాకు కెప్టెన్ గా ఎంపికైన కొన్ని గంటలకే మాత్రే తన బ్యాటింగ్ తో మోత మోగించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటిగ్ చేసిన విదర్భ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఓపెనర్లు అథర్వ తైడే (64), అమన్ మొఖడే

(61) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిగిలిన వారు విఫలం కావడంతో విదర్భ రెండు వందల మార్క్ చేరుకోలేకపోయింది. లక్ష్య ఛేదనలో మాత్రే సెంచరీతో ముంబై 17.5 ఓవర్లలో అలవోకగా విజయం సాధించింది. అజింక్య రహానె (0), హార్దిక్ తమోర్ (1) త్వరగానే ఔటయ్యారు. ఈ దశలో మాత్రే సూర్యకుమార్ యాదవ్ (30 బంతుల్లో 35), శివం దూబే (19 బంతుల్లో 39లి) లతో కలిసి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు.

# కోహ్లీ, రోహిత్ పై టీమిండియా బౌలింగ్ కోచ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వెటరన్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్‌లోనూ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అభిప్రాయపడ్డాడు. కీలక టోర్నమెంట్లలో ఒత్తిడిని ఎదుర్కొని, ట్రోఫీలు గెలిచిన వారి అనుభవం జట్టుకు ఎంతో ముఖ్యమని నొక్కిచెప్పాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మోర్కెల్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సందర్భంగా మోర్కెల్ మాట్లాడుతూ, “రోహిత్, కోహ్లీ కచ్చితంగా నాణ్యమైన ఆటగాళ్లు. వారు కఠోర సాధన చేయడానికి, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడానికి సిద్ధంగా ఉన్నంత వరకు జట్టులో కొనసాగవచ్చు. నేను ఎప్పుడూ అనుభవాన్నే నమ్ముతాను. అలాంటి అమూల్యమైన అనుభవం మరెక్కడా దొరకదు. వారు ఎన్నో ట్రోఫీలు గెలిచారు, పెద్ద టోర్నమెంట్లలో ఎలా ఆడాలో వారికి బాగా తెలుసు. కాబట్టి, మానసికంగా, శారీరకంగా వారు సిద్ధంగా ఉన్నారని భావిస్తే, తప్పకుండా ఆడవచ్చు. ప్రపంచకప్‌కు ఇంకా చాలా సమయం ఉంది” అని వివరించారు. వారిద్దరికీ బౌలింగ్ చేయడం ఎంత కష్టమో మోర్కెల్ తన సొంత అనుభవంతో పంచుకున్నారు. “నేను వారికి వ్యతిరేకంగా ఎన్నో మ్యాచ్‌లు ఆడాను. వారికి బౌలింగ్ చేసేటప్పుడు నాకు నిద్రలేని రాత్రులు గడిచాయి. ఒక బౌలర్‌గా వారిని ఎదుర్కోవడానికి ఎలాంటి సన్నద్ధత అవసరమో నాకు తెలుసు. కాబట్టి, వారిద్దరూ ప్రపంచకప్‌లో ఆడాలనే వాదనకు నా పూర్తి మద్దతు ఉంటుంది” అని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ఓడినా, రోహిత్ శర్మ అద్భుతంగా రాణించి ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’గా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా చివరి మ్యాచ్‌లో అజేయంగా 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. ప్రస్తుతం ఆదివారం రాంచీలో దక్షిణాఫ్రికాతో జరగనున్న మ్యాచ్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. ఇదే సమయంలో, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో ఓటమిపాలైనప్పటికీ, ఫార్మాట్ మారడం జట్టుకు కలిసొస్తుందని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశాడు. “గత రెండు వారాలు మాకు నిరాశ కలిగించాయి. కానీ ఇప్పుడు మేం దాని నుంచి బయటపడి, వైట్ బాల్ క్రికెట్‌పై పూర్తి శక్తిని కేంద్రీకరించాం. రోహిత్, విరాట్ వంటి సీనియర్ల రాకతో జట్టులో కొత్త ఉత్సాహం నెలకొంది” అని తెలిపాడు. అయితే, ఈ సిరీస్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితులైన శుభ్‌మన్ గిల్ మెడ గాయంతో, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్లీహ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో దూరమయ్యారు. వారిద్దరూ ప్రస్తుతం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారని, వేగంగా కోలుకుంటున్నారని మోర్కెల్ తెలిపారు. గిల్, శ్రేయస్ ఇద్దరూ తమ సన్నద్ధతను ప్రారంభించారని, త్వరలోనే జట్టులోకి తిరిగి వస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఐపీఎల్ వేలానికి ముందు పృథ్వీ షా మెరుపులు.. 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంతకాలంగా ఫామ్ కోల్పోయి, జట్టులో చోటు కోసం ఇబ్బంది పడుతున్న యువ ఓపెనర్ పృథ్వీ షా మళ్లీ తన పాత దూకుడును ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా ఇవాళ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్‌గా బరిలోకి దిగి విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 36 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేసి, రాబోయే ఐపీఎల్ మినీ వేలానికి ముందు ఫ్రాంచైజీలకు బలమైన సంకేతాలు పంపాడు.

కోల్‌కతాలోని సాల్ట్ లేక్ క్యాంపస్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 192 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మహారాష్ట్రకు పృథ్వీ షా అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి తన ఉద్దేశాన్ని చాటాడు. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణితో కలిసి తొలి వికెట్‌కు 73 బంతుల్లోనే 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో మహారాష్ట్రకు షా కెప్టెన్సీ వహిస్తున్నాడు. గత ఏడాది పేలవ ఫామ్, క్రమశిక్షణ సమస్యల కారణంగా పృథ్వీ షా ఐపీఎల్ కాంట్రాక్ట్ కోల్పోయిన విషయం తెలిసిందే. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేయడంతో వేలంలో ఏ జట్టూ అతడిని కొనుగోలు చేయలేదు. ముంబై జట్టులో అవకాశాలు లేకపోవడంతో ఈ సీజన్‌లో మహారాష్ట్రకు మారాడు. ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో కేవలం 5 పరుగులకే ఔటైనప్పటికీ, కీలకమైన రెండో మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. డిసెంబర్ 15న అబుదాబిలో ఐపీఎల్ మినీ వేలం జరగనున్న నేపథ్యంలో పృథ్వీ షా ప్రదర్శన అతడికి మళ్లీ అవకాశాలు తెచ్చిపెట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, అతడిని దక్కించుకోవడానికి ఫ్రాంచైజీలు పోటీపడే అవకాశం ఉంది.

**అనసూయ తన అందమైన చీర ఫోటోలతో పండుగ వైబ్స్‌ని తీసుకువస్తుంది**



# చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహెూ అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్

డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖి తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది.

కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా నటించనున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com